# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | గురువారం - 15 - మే - 2025 | సంపుటి : 2 | సంచిక : 354 | పేజీలు : 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


## పాకిస్తాన్‌కు మరో భారీ షాక్

### బలూచిస్తాన్ స్వాతంత్ర్యం ప్రకటింపు




- మెరుపుదాడులతో పాక్‌కు తీవ్ర నష్టాలు
- బలూచ్ తెగల తిరుగుబాటుకు ఊహించని మలుపు
- కొత్త దేశానికి జాతీయ గుర్తులు, పార్లమెంట్ భవనం ప్రకటించిన బలూచ్ లిబరేషన్ ఆర్మీ
- అంతర్జాతీయ దేశాలకు బలూచిస్తాన్ పిలుపు: ఎంబసీలు ఏర్పాటు చేయండి
- భారత్-పాక్ ఉద్రిక్తతల నడుమ కాల్పుల విరమణ ఒప్పందం

వివరాలు 2లో..

## గొంతెండిపోతోంది నీళ్లు ప్లీజ్

### భారత్‌కు లేఖ రాసిన పాకిస్తాన్

### నీటి ఎద్దడితో తీవ్ర సంక్షోభంలో పాకిస్తాన్

- సింధూ ఒప్పందం సస్పెన్షన్ కొనసాగుతుందని భారత్ స్పష్టం
- ప్రపంచ బ్యాంకు జోక్యం నిరాకరణ, పాక్ కు మరింత ఒత్తిడి
- భారత్–పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం, కానీ నీటి ఒప్పందంపై గందరగోళం
- నీటి నిల్వల సమస్య, వరదల ముప్పుతో పాకిస్తాన్ అశాంతి

వివరాలు 2లో..

## భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా భూషణ్ రామకృష్ణ గవాయ్ ప్రమాణ స్వీకారం

- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా గవాయ్ ప్రమాణం
- సీజేఐగా నియమితులైన రెండో దళిత న్యాయమూర్తిగా చరిత్ర సృష్టి
- అమరావతి నుంచి సుప్రీంకోర్టు శిఖరానికి.. న్యాయజీవిత పరిణామం
- 700కిపైగా ధర్మాసనాల్లో భాగస్వామ్యం – ఆరేళ్లలో సంచలన తీర్పుల్లో పాత్ర
- రాజకీయ వారసత్వం ఉన్నా.. రాజకీయాలకు దూరమే అంటున్న జస్టిస్ గవాయ్
- పదవీ విరమణ అనంతరం ఇతర పదవులపై ఆసక్తి లేదన్న అభిప్రాయం

వివరాలు 2లో..

# భూలోకంలో మూడు ఏళ్లలో కూలిన ప్రాజెక్టు కాళేశ్వరం మాత్రమే!

## సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు

- జలసౌధలో కొలువుల పండుగ: నియామక పత్రాలు అందజేసిన సీఎం
- "ఉద్యోగం కాదు... ఇది భావోద్వేగం": నియామితులపై సీఎం భావోద్వేగ ప్రసంగం
- నీటి కోసం పుట్టిన తెలంగాణ ఉద్యమం... నేడు నీటిపారుదల శాఖలో 1161 నియామకాలు
- 2 లక్షల కోట్లు ఖర్చుపెట్టినా పూర్తి కాని ప్రాజెక్టులపై ఎద్దేవా
- "కాళేశ్వరం ప్రాజెక్టు మూడు ఏళ్లలోనే కుప్పకూలింది – భూ ప్రపంచంలోనే అపూర్వం"
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో సాయిల్ టెస్టులేదన్న ఆరోపణ
- "ఇంజనీర్ల పని రాజకీయ నాయకులు చేసేసరికి నష్టమయ్యింది ప్రజలకే"
- ఎస్ఎల్బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులకు ప్రాధాన్యత
- గ్రూప్ వన్ నియామకాలను అడ్డుకున్నవారి వెనుక రాజకీయ నేతల హస్తం: త్వరలో నియామకాలు పూర్తి చేస్తాం



(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

మూడేళ్లలో కుప్పకూలిన ప్రాజెక్టు భూ ప్రపంచంలో కాళేశ్వరం మాత్రమేనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. జలసౌధలో జరిగిన కొలువుల పండుగ కార్యక్రమంలో ఉద్యోగాలు సాధించిన వారికి నియామక పత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రసంగంలో కీలక వ్యాఖ్యలు చేశారు. నీళ్లు మన నాగరికత.. నీళ్ల కోసమే తెలంగాణ ఉద్యమం పుట్టిందని .. నీళ్ల కోసం మొదలైన మన ఆకాంక్షనే రాష్ట్రాన్ని సాధించి పెట్టిందని గుర్తు చేశారు. ఇది ఉద్యోగం కాదు.. ఒక భావోద్వేగం.. ఆ భావోద్వేగానికి మీరే ప్రతినిధులని తెలిపారు.

భావోద్వేగంతో కొన్ని పార్టీలు రాజకీయ లబ్ది పొందాయి .. 2 లక్షల కోట్లు ఖర్చుపెట్టినా తెలంగాణలో ఉమ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు పూర్తి కాలేదని తెలిపారు. తెలంగాణ వచ్చి పదేళ్లయినా ప్రాజెక్టులు ఇంకా ఎందుకు పూర్తి కాలేదని ప్రశ్నించారు. ఆ నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి? మేధావులు, ఉద్యోగులు ఈ విషయంపై ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. ప్రాజెక్టులను పూర్తి చేయాలనే సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తుందిని.. అందుకే నీటి పారుదల శాఖలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తున్నామన్నారు. ఈ పదిహేను నెలల్లో ఒక నీటిపారుదలశాఖలోనే 1161 ఉద్యోగా ఖాళీలను భర్తీ చేశామని తెలిపారు.

మిగతా 2లో..



# శాంతి చర్చలకు సిద్ధం

## కేంద్రానికి మావోయిస్టుల సంచలన లేఖ

- తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో బీఎస్ఎఫ్ ఆపరేషన్ 'కగార్': భారీ మృతులు
- లంకపల్లి అడవుల్లో 30కి పైగా మావోయిస్టుల మృతి
- శాంతి చర్చల అంశాన్ని ముందుకు తీసుకొచ్చిన మావోయిస్టు కేంద్ర కమిటీ
- "ప్రజా సమస్యల పరిష్కారానికే చర్చలు" – మావోయిస్టుల ప్రకటన
- కేంద్రానికి లేఖ: చర్చలపై మోదీ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్
- తెలంగాణ ప్రభుత్వం స్పందనకు ప్రశంస, కేంద్రం-ఛత్తీస్‌గఢ్ నిరాకరణపై విమర్శ
- "విప్లవానికి పునాది ప్రభుత్వ వ్యతిరేక విధానాలే" – మావోయిస్టుల విమర్శ
- "వాస్తవ సమస్యలు పరిష్కారమైతే ఆయుధపోరాటం అవసరం ఉండదు" – శాంతి ప్రతిపాదనలో హామీ


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

కేంద్ర కమిటీ

(ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు)

మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ఇటీవల తెలంగాణ ఛత్తీస్ గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టల్లో బీఎస్ఎఫ్ బలగాలు ఆపరేషన్ కగార్ను నిర్వహించాయి. ఈ ఆపరేషన్లో అనేకమంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. బీజాపూర్ జిల్లా శివారు లంకపల్లి అడవుల్లో నిన్న 30 మందికి పైగా మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే మావోయిస్టులు తాజాగా శాంతి చర్చల అంశాన్ని తెరపైకి తెచ్చారు. కేంద్రంతో చర్చలకు తాము సిద్ధమని ఓ లేఖ విడుదల చేశారు. తాము శాంతి చర్చలకు సిద్ధమంటూ మావోయిస్టులు సంచలన ప్రకటన చేశారు.

మిగతా 2లో..

## రేపట్నుంచి కాళేశ్వరం సరస్వతీ నది పుష్కరాలు

- రేపటి నుంచి పుష్కరాలు ప్రారంభం – సీఎం రేవంత్ రెడ్డి ఘన ప్రారంభం
- గోదావరి–ప్రాణహిత సంగమంలో పుష్కరాల ఘట్టం
- ముందుగా నీటి ఎద్దడిపై ఆందోళన – అకాల వర్షా లతో ఊరట
- మళ్లీ జీవంతో నదీ తీరాలు – 3,500 క్యూసెక్కుల ప్రవాహంతో భక్తులకు ఉపశమనం
- శ్రీపాదసాగర్ ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటి విడుదలకు సన్నాహాలు
- దేవాదాయ శాఖ, నీటిపారుదల శాఖ సమన్వయం – భక్తుల
- స్నానాలకు ఏర్పాట్లు పూర్తి
- కాళేశ్వరం వద్ద నీటి మట్టం 30 సెం.మీ. పెరుగుదల – నదీ గర్భంలో 30 అడుగుల నీళ్లు

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

సరస్వతీ నది పుష్కరాలకు సమయం ఆసన్నమైంది. రేపటి నుంచి తెలంగాణలోని కాళేశ్వరం దేవస్థానం చెంత గోదావరి -ప్రాణహిత సంగమ ప్రాంతంలో పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. రేపు(గురువారం) పుష్కరాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ పుష్కరాలు ఈనెల 26వ తేదీ వరకూ జరుగనున్నాయి. సరిగ్గా పుష్కరాల వేళ, అడుగంటిన నది.. మళ్లీ ప్రవాహ స్థాయికి చేరుకుంది.

మిగతా 2లో..

## జీహెచ్ఎంసీలో ట్రాన్స్ జెండర్ల నియామకాలు!




(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు): జీహెచ్ఎంసీ(గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీ కార్పోరేషన్)లో ట్రాన్స్ జెండర్ల నియామకానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. బల్దియాలోని పలు విభాగాల్లో ఔట్ సోర్సింగ్ విధానంలో ట్రాన్స్ జెండర్లను తీసుకోవాలని నిర్ణయించారు. జీహెచ్ఎంసీ పార్కులు, గ్రౌండ్స్, వాటర్ బోర్డు రిజర్వాయర్ల వద్ద సెక్యూరిటీ గార్డులుగా నియమించేలా అధికారులు ప్లాన్ చేస్తున్నారు. ఇక స్ట్రీట్ లైట్స్ మెయింటెనెన్స్, గ్రీన్ మార్షల్స్ గా అవకాశాలను సైతం అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ మేరకు బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ట్రాన్స్ జెండర్లతో సమావేశం ఏర్పాటు చేసి.. వారికి ఉపాధి వివరాలను అధికారులు తెలిపారు.

## కాకతీయుల కళా వైభవానికి

# మంత్రముగ్ధులైన మిస్ వరల్డ్ ముద్దుగుమ్మలు

- రామప్ప, వేయి స్తంభాల గుడిని సందర్శించిన అందాల భామలు
- "తెలంగాణ జరూర్ ఆనా" కార్యక్రమంలో ఓరుగల్లు వైభవాన్ని ఆస్వాదన
- చీరకట్టులో రామప్ప ఆలయ సందర్శన – గిరిజన నృత్యాలతో ఘన స్వాగతం
- నీటిలో తేలే ఇటుకలు చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసిన మిస్ వరల్డ్ బృందం
- నంది చెవిలో కోరికలు చెప్పిన సుందరీమణులు – ప్రత్యేక పూజలు, ఫోటోషూట్
- పేరిణి, గుస్సాడీ, కూచిపూడి నృత్యాలు తిలకించిన విదేశీ అతిధులు
- తెలంగాణ వంటకాలను ఆస్వాదించిన అందగత్తెలు.. హరిత హోటల్‌లో సాంస్కృతిక శోభ
- భద్రతపై పటిష్ట చర్యలు – పోలీసుల నుంచి ప్రత్యేక బందోబస్తు

3లో..



తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# భూలోకంలో మూడు ఏళ్లలో కూలిన ప్రాజెక్టు కాళేశ్వరం మాత్రమే!



(మొదటి పేజీ తరువాయి)

అత్యంత ప్రాధాన్యమైన శాఖ నీటిపారుదల శాఖ అందుకే ఆనాడు ఇరిగేషన్ ప్రాధాన్యతగా తీసుకుని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు కట్టారన్నారు.
గతంలో కట్టిన సాగునీటి ప్రాజెక్టులు ఎన్ని ఉపద్రవాలు వచ్చినా ఇప్పటికీ చెక్కు చెదరలేదని.. కానీ కాళేశ్వరం మూడేళ్ళలోనే కట్టడం, కూలడం రెండూ జరిగిపోయాయని విమర్శించారు. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో 50 వేల ఎకరాలకు కూడా సాగునీరు ఇవ్వలేకపోయారని తెలిపారు. కట్టిన మూడేళ్లలో కుప్పకూలిన ప్రాజెక్టు భూ ప్రపంచంలో కాళేశ్వరం మాత్రమేనని ఎద్దేవా చేశారు. ఎలా కట్టకూడదో, ఎలా కడితే ప్రజలకు నష్టం జరుగుతుందో అనే దానికి ఉదాహరణ కాళేశ్వరం అన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు కట్టిన చోట కనీసం సాయిల్ టెస్ట్ చేయలేదని.. 80 వేల పుస్తకాలు చదివిన వ్యక్తి ఇంజనీరుగా మారి కట్టిన కాళేశ్వరం పరిస్థితి ఇది అని విమర్శించారు. ఇంజనీర్ల పని ఇంజనీర్లే చేయాలి.. రాజకీయ నాయకుల పని రాజకీయ నాయకులే చేయాలన్నారు.
ఇంజనీర్లు తమ విచక్షణతోనే పనిచేయాలని.. పరిమిత జ్ఞానంతో రాజకీయ నాయకులు చెప్పే మాటలు వింటే నష్టపోయేది మీరేనని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో లోపభూయిష్ట నిర్మాణాలతో ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఎప్పుడు ఏది కూలుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎవరి నిర్లక్ష్యంతో ఎస్ఎల్బీసీ పూర్తి కాలేదో అందరికీ తెలుసు ...తెలంగాణ ప్రజల బిగ్గెస్ట్ సెంటు మెంట్ నీళ్లు నీళ్లు అందించే సాగునీటి ప్రాజక్టుల నిర్మాణంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎసెల్బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గ్రూప్ వన్ నియామకాలను అడ్డుకోవడం వెనక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో తెలుసు ..త్వరలోనే గ్రూప్స్ ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తామన్నారు.



## భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా భూషణ్ రామకృష్ణ గవాయ్ ప్రమాణ స్వీకారం

(ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు)

సుప్రీంకోర్టు 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు తదితరులు హాజరయ్యారు. జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన రెండో దళిత వ్యక్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్ రికార్డులకెక్కారు.
జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ 1960 నవంబర్ 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించారు. 1985లో లా ప్రాక్టీస్ ప్రారంభించిన తర్వాత, భోసలే వంటి సీనియర్ న్యాయవాదులతో కలిసి పనిచేశారు. అనతికాలంలోనే స్వతంత్రంగా ప్రాక్టీస్ చేయడం ప్రారంభించారు. ఆయన మునిసిపల్ కార్పొరేషన్లు, విశ్వవిద్యాలయాలు, కార్పొరేషన్లకు స్టాండింగ్ కౌన్సిల్‌గా ఉన్నారు. నాగ్‌పూర్ బెంచ్‌లో కెరీర్ ప్రారంభించిన ఆయన తన పట్టుదలతో సీజేఐ దాకా ఎదిగారు.
2000లో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఆ తరువాత నాగ్‌పూర్ బెంచ్‌లో ప్రభుత్వ ప్లీడర్ అయ్యారు. 2003లో హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2005లో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2019లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. ఇప్పుడు 14 మే 2025న భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన పదవీకాలం 2025 నవంబర్ 23వరకు ఉంటుంది. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన జస్టిస్ గవాయ్ ఆరేళ్లలోనే సుమారు 700 ధర్మాసనాల్లో భాగస్వామిగా ఉన్నారు. సంచలన కేసుల తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు.
ప్రముఖ రాజకీయ నాయకుడు, బిహార్, కేరళ గవర్నర్ ఆర్ఎస్ గవాయ్ కుమారుడే సీజేఐ జస్టిస్ గవాయ్. ఆయన తండ్రి ఆర్ఎస్ గవాయ్ అంబేద్కర్ వాది. అలాగే, పార్లమెంట్ సభ్యులుగా కూడా పనిచేశారు. ఈ క్రమంలో తన తండ్రిలాగే రాజకీయాల్లోకి వస్తారా? అని అడిగినప్పుడు జస్టిస్ గవాయ్ ఆసక్తికర సమాధానం చెప్పారు. రాజకీయాలపై ఆసక్తి లేదని చెప్పారు. పదవీ విరమణ తర్వాత ఎలాంటి బాధ్యతలను తాను తీసుకోవాలనుకోవడం లేదని పేర్కొన్నారు. ఇతర పదవులన్నీ కూడా సీజేఐ కంటే తక్కువే అని ఆయన అభిప్రాయపడ్డారు. ఆఖరికి గవర్నర్ పదవికి కూడా సీజేఐ కంటే తక్కువే చెప్పుకొచ్చారు.



# శాంతి చర్చలకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు మావోయిస్టు కేంద్ర కమిటీ లేఖ విడుదల చేసింది. ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం తమతో శాంతి చర్చలకు సుముఖంగా ఉందా ? లేదా? అన్న దానిపై స్పష్టత ఇవ్వాలని లేఖలో పేర్కొంది. ప్రజల సమస్యల పరిష్కారానికై ఈ శాంతి చర్చలు జరపాల్సిన అవసరం ఉందన్న మావోయిస్టు కేంద్రకమిటీ.. ఇందుకు తెలంగాణ ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపింది.
తమ పార్టీ కేంద్రకమిటీ తరఫున తాను ప్రజా సమస్యల పరిష్కారానికై కాల్పుల విరమణ ప్రకటించి, శాంతి చర్చలు జరపాలని ఏప్రిల్ 25న రెండవసారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశానని, దీనిపై తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించడం ఆనందించదగిన విషయమన్నారు. దీనిపై కేంద్రం నుంచి, ఛత్తీస్ గఢ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వ్యతిరేక స్పందన రావడం గమనార్హమన్నారు. కాల్పుల విరమణ ప్రసక్తే లేదని, మావోయిస్టులు ఆయుధాలను వదలకుండా ఉంటే వారితో శాంతి చర్చలకు సిద్ధంగా లేమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఛత్తీస్ గఢ్ డిప్యూటీ సీఎం, హోంమంత్రి విజయ్ శర్మ తెలిపారన్నారు. తాము కాల్పుల విరమణ చేస్తే మావోయిస్టులు బలపడతారని మోదీ ప్రభుత్వం, గోదీ మీడియా ప్రచారం చేస్తున్నాయని, ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. ఏ దేశంలోనైనా ప్రజా వ్యతిరేక విధానాలే విప్లవకారులు బలపడేందుకు పునాది కల్పిస్తాయని, సమాజంలో భూమి సమస్య, ఆకలి, పేదరికం, సామాజిక, ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, మహిళల సమస్యలు, దళితుల సమస్యలు, కుల సమస్య, జాతుల సమస్య, తదితర మౌలిక సమస్యలు ఉన్నంత వరకూ ఈ పునాది ఉంటుందన్నారు. ప్రభుత్వ విధానాలు ప్రజలకు అనుకూలంగా ఉంటే విప్లవకారులు బలపడే అవకాశం ఉండదన్నారు. తమ పార్టీ ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చిన ప్రజా సమస్యలను పరిష్కరించే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే శాంతి చర్చలు జరిపి, సమస్యలకు సరైన పరిష్కారాలను కనుగొని ఒక ఒప్పందానికి వస్తే.. విప్లవోద్యమ ప్రాంతాల్లో రాజ్యహింసకు, మా సాయుధ పోరాటానికి పునాది లేకుండా పోతుందన్నారు. కాబట్టి తమతో శాంతి చర్చలు జరిపేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధమో, కాదో స్పష్టం చేయాలని కోరారు.

## గొంతెండిపోతోంది నీళ్లు ప్లీజ్
### భారత్‌కు లేఖ రాసిన పాకిస్తాన్

(ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు)




సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేయడాన్ని మళ్లీ సమీక్షించి.. నిర్ణయం వెనక్కి తీసుకోవాలని పాకిస్తాన్ ప్రభుత్వం భారత్ ను వేడుకుంది. ఈ మేరకు లేఖను భారత ప్రభుత్వానికి పంపింది. తాము తీవ్రమైన నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నామని.. పాకిస్తాన్ చెప్పింది. పెహల్గాంలో తీవ్రవాదులు భారతీయ పర్యాటకుల్ని కాల్చి చంపిన తర్వాత పాకిస్తాన్ తో అన్ని రకాల సంబంధాలను తెంపుకోవాలని భారత్ నిర్ణయించింది. ఇందులో భాగంగా సింధూనది పంపిణీ ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. ఈ అంశంలో జోక్యం చేసుకోవడానికి ప్రపంచ బ్యాంకుకే అధికారం ఉంది. ప్రపంచ బ్యాంకు కూడా జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. దీంతో పాకిస్తాన్ కు నీళ్లు ఆగిపోయాయి. అప్పట్నుంచి పాకిస్తాన్ తీవ్ర సమస్యల్లో ఉంది. సింధూ జలాల వల్లనే సగం పాకిస్తాన్ నీళ్లు తాగుతోంది. వ్యవసాయం చేసుకుంటోంది. ఆ నీటిని ఆపేస్తే.. వ్యవసాయం కూడా సాగే అవకాశం ఉండదు. ఈ పరిస్థితి అప్పుడే కనిపిస్తుండటంతో.. పాకిస్తాన్ కాళ్ల బేరానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. పాకిస్తాన్ రాసిన లేఖలో ఏముందో ఇంకా స్పష్టత లేదు. అయితే 1969 వియన్నా కన్వెన్షన్ ఆఫ్ లా ఆఫ్ ట్రీటీస్ (VCLT) ప్రస్తావన చేసినట్లుగా తెలుస్తోంది. తమ హక్కులను కాలరాశారని చెప్పడంతో పాటు పడుతున్న కష్టాలను కూడా చెప్పుకున్నట్లుగా తెలుస్తోంది. పెహల్గాం దాడుల తర్వాత తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే అనూహ్యంగా కాల్పుల విరమణ ప్రకటంచారు. భారత్, పాకిస్తాన్ మధ్య డీజీఎంఓ స్థాయిలో చర్చలు జరిగాయి. సీజ్‌ఫైర్ అమలులోకి వచ్చింది. అయినప్పటికీ, సింధూ జలాల ఒప్పందం సస్పెన్షన్ కొనసాగుతుందని ఇటీవల భారత ప్రభుత్వం ప్రకటించింది. పాకిస్తాన్ సింధూ జలాల ఒప్పందం సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా రాయబార నోటీసు లేదా లేఖ పంపేందుకు సిద్ధమవుతున్నట్లు కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతోంది. భారత్ ఇండస్ ట్రీటిని క్యాన్సిల్ చేసి.. నీళ్లను ఆపేసింది. ఈ కారణంగా సింధూ నదిపై డ్యాములన్నీ నిండిపోయాయి. వాటిని నిల్వ చేసుకోవడానికి అవసరమైనంత మౌలిక సదుపాయాలు లేవు. ఈ కారణంగా కిందకు నీరు పంపాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ క్రమంలో పాకిస్తాన్ కు వరదలు వచ్చేలా గతంలో ఒక్క సారే రిలీజ్ చేసింది. ఈ సారి అలాంటి ప్రయత్నం చేస్తుందా.. పరిస్థితులు కాస్త మెరుగుపడ్డాయి కాబట్టి మానవతా దృక్పథంతో నీటిని వదుదల చేస్తారా అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది.

# రేపట్నుంచి కాళేశ్వరం సరస్వతీ నది పుష్కరాలు

(మొదటి పేజీ తరువాయి)

దీంతో పుష్కరాల్లో భక్తుల స్నానాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తప్పదన్న భయాందోళనలు దూరమయ్యాయి. గోదావరి-ప్రాణహిత నదులు సంగమించే చోట అంతర్వాహినిగా ఉందని భక్తులు విశ్వసించే సరస్వతి నదికి ఈనెల 15 నుంచి పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. పుష్కరాలు నిర్వహించే కాళేశ్వరం దేవస్థానం చెంత గోదావరి-ప్రాణహిత సంగమ ప్రాంతంలో గత నెలలోనే నీళ్లు పూర్తిగా అడుగంటాయి. పుష్కరాలకు నెల ముందు నుంచి నీటి సమస్య బాగా పెరుగుతూ వచ్చింది. దీంతో పుష్కరాల నాటికి నీళ్లు మరీ తగ్గి భక్తులు పుణ్య స్నానాలు చేయలేని దుస్థితి ఏర్పడుతుందన్న ఆందోళన వ్యక్తమైంది. ఇదే విషయాన్ని దేవాదాయ శాఖ ప్రభుత్వం దృష్టికి తెచ్చింది. దీంతో మంత్రి శ్రీధర్ బాబు స్పందించి, నీటి పారుదల శాఖ అధికారులతో చర్చించారు. ఎల్లంపల్లి శ్రీపాదసాగర్ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయటం తప్ప ప్రత్యామ్నాయం లేదన్న అభిప్రాయం వ్యక్తం కావటంతో, ఆమేరకు ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను అప్పట్లో ఆదేశించారు.
ఇలాంటి పరిస్థితిలో ఏం చేయాలన్న విషయంలో ప్రభుత్వం తల పట్టుకున్న తరుణంలో అకాల వానలు ఆదుకున్నాయి. ప్రాణహిత బేసిన్ అయిన మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉమ్మడి ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఇటీవల అకాల వర్షాలు భారీగా కురిశాయి. దీంతో ఒక్కసారిగా ప్రాణహిత నదిలో నీటి ప్రవాహం పెరిగింది. నెల రోజుల క్రితంతో పోలిస్తే ప్రస్తుతం కాళేశ్వరం దేవాలయం వద్ద నదిలో నీటి మట్టం ఏకంగా 30 సెం.మీ. మేర పెరిగింది. ప్రస్తుతం 3,500 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతోంది. నదీ గర్భంలో గరిష్టంగా 30 అడుగుల మేర నీళ్లు ఉండటం విశేషం.









## పాకిస్తాన్‌కు మరో భారీ షాక్
### బలూచిస్తాన్ స్వాతంత్ర్యం ప్రకటింపు

(ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు)

భారత్, పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా జోక్యంతో కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. పాక్ పై భారత్ మెరుపుదాడులకు పాక్‌కు చావు తప్పి కన్నులొట్టపోయినట్లు అయింది. దీని నుంచి తేరుకునే లోపు పాకిస్తాన్‌కు మరో షాక్ తగలింది. గత కొంతకాలంగా తమను ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేయాలని పాక్ పై తిరుగుబాటు చేస్తున్న బలూచ్ తెగల వారు.. ఎవరూ ఊహించని విధంగా స్వతంత్ర దేశంగా ప్రకటించుకున్నారు. వివరాల్లోకి వెళితే.. బలూచిస్తాన్, పాకిస్తాన్‌లోని పశ్చిమ ప్రాంతంలో ఉన్న ఒక ప్రావిన్స్, దీర్ఘకాలంగా స్వాతంత్ర ఉద్యమాలకు కేంద్రంగా ఉంది. బలూచ్ ప్రజలు తమ సహజ వనరుల దోపిడీ, రాజకీయ హక్కుల కొరత, పాకిస్తాన్ సైన్యం చేస్తున్న అణచివేతలపై ఆరోపణలు చేస్తూ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నారు. బలూచ్ లిబరేషన్ ఆర్మీ ఈ ఉద్యమంలో ప్రముఖ సాయుధ సంస్థగా ఉంది. ఇది పాకిస్తాన్ సైన్యం, మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తూ స్వతంత్ర బలూచిస్తాన్ కోసం పోరాడుతోంది. ఈ క్రమంలోనే నేడు స్వతంత్ర దేశంగా అవతరించినట్లు స్వయంగా ప్రకటించుకుంది. అలాగే నూతన ప్రభుత్వ ఏర్పాటుకు తాము కసరత్తు చేస్తున్నామని క్వెట్టాలో కొత్త పార్లమెంట్ కు ఫోటోలు, జాతీయ చిహ్నం, జాతీయ గీతానికి సంబంధించిన వీడియోను బలూచిస్తాన్ విడుదల చేసింది. అలాగే భారత్ సహా ఇతర దేశాలు తమ కొత్త బలూచిస్తాన్ దేశానికి వచ్చి ఎంబసీలు ఏర్పాటు చేయాలని కోరింది.







## కాకతీయుల కళా వైభవానికి

# మంత్రముగ్ధులైన మిస్ వరల్డ్ ముద్దుగుమ్మలు

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

కాకతీయుల కళా వైభవానికి ప్రపంచ ముద్దుగుమ్మలు ఫిదా అయ్యారు. మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా ఓరుగల్లుకు చేరుకున్న అందాల భామలు రామప్ప, వేయి స్తంభాల గుడిని సందర్శించారు. చూపుతిప్పనివ్వని రామప్ప శిల్పాల హోయలకు ముగ్ధులయ్యారు. వేయి స్తంభాల ఆలయమంతా కలియ తిరిగిన సుందరీమణులు నిర్మాణ నైపుణ్యానికి ఆశ్చర్యపోయారు. సంప్రదాయ దుస్తుల్లో హాజరైన ముద్దుగుమ్మలు ఇరు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

"తెలంగాణ జరూర్ ఆనా" పేరుతో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలు అట్టహాసంగా సాగుతున్నాయి. పర్యాటకుల స్వర్గధామంగా పిలుచుకునే ఓరుగల్లు వైభవాన్ని ప్రపంచ సుందరీమణులు ఆస్వాదిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా 57 మంది ముద్దుగుమ్మలు వరంగల్‌కు చేరుకున్నారు. హనుమకొండలోని హరిత హోటల్‌లో దిగిన అందగత్తెలకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సీపీ సన్‌ప్రీత్ సింగ్‌తో పాటు మహిళలు బతుకమ్మలు, మేళతాళాలతో సాదర స్వాగతం పలికారు.

**నృత్య ప్రదర్శనలతో ఘనస్వాగతం :** మిస్ వరల్డ్ పోటీదారుల్లోని ఓ బృందం ములుగు జిల్లాలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయాన్ని సందర్శించింది. గిరిజన సంప్రదాయ కొమ్ముకోయ నృత్యాల ప్రదర్శనలతో అధికార యంత్రాంగం స్వాగతం పలికింది. చీరకట్టులో ఆలయానికి వచ్చిన ముద్దుగుమ్మల హోయలొలికే రామప్ప శిల్ప సౌందర్యానికి ముగ్ధులయ్యారు. శతాబ్దాలు దాటినా చెక్కుచెదరకుండా సాండ్ బాక్స్ టెక్నాలజీతో నిర్మితమైన రామప్ప ఆలయ ప్రత్యేకతను తెలుసుకున్నారు. నీటిలో తేలియాడే ఇటుకలను స్వయంగా చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

**నంది చెవిలో తమ కోరికలు :** ప్రత్యేక పూజలు చేసి రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. మరో బృందం హనుమకొండలోని వేయి స్తంభాల గుడిని సందర్శించింది. ఆలయం ముందున్న నంది వద్ద అందరూ కలిసి ఫోటోషూట్ నిర్వహించారు. నంది చెవిలో తమ కోరికలు చెప్పుకున్న సుందరీమణులు వేయి స్తంభాల ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

కాకతీయుల కళా వైభవంతో పాటు పేరిణి, గుస్సాడీ, కూచిపూడి నృత్యాలను మిస్‌వరల్డ్ పోటీదారులు తిలకిస్తున్నారు. కళ్లు చెదిరే లేజర్ షో, లైటింగ్ షోలను వీక్షించనున్నారు. అనంతరం హరిత హోటల్‌లో చేయి తిరిగిన చెఫ్‌లు చేసిన తెలంగాణ ప్రత్యేక వంటకాలను ఆస్వాదించనున్నారు. సుందరాంగుల పర్యటన దృష్ట్యా పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు.
















తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్‌కు స్వాగతం పలికిన ఎంపి కడియం కావ్య

**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:**
వరంగల్ పర్యటనలో భాగంగా మిస్ వరల్డ్ పోటీదారుల బృందం వేయిస్తంభాల ఆలయాన్ని సందర్శించింది. వారిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య పుష్పగుచ్ఛాలతో స్వాగతించారు. అనంతరం 22 మందితో కూడిన సుందరీమణుల బృందం ఆలయ నిర్మాణ శైలి, శిల్ప కళావైభవాన్ని ఆసక్తిగా పరిశీలించింది. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సహా అధికారులు పాల్గొన్నారు.







# ఫిర్యాదుదారులతో పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా మెలగాలి

**సమయపాలనా పాటిస్తూ క్రమశిక్షణ, నీతి నిజాయితితో విధులు నిర్వర్తించాలి**
**-- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**
వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జిల్లాలో వివిధ పోలీస్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... విధుల్లో ఉన్న సమయంలో క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ,విధులు గర్వంగా మంచి టర్న్ అవుట్ తో అప్పగించిన విధులు గర్వంగా నిబద్ధతతో నిర్వహించమన్నారు.క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని వివరించారు. విధులు పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.నీతి,నిజాయితీతో పనిచేసే వారికి పోలీస్ శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. ఏదైనా పిర్యాదు వస్తే వారిని ఎక్కువసేపు వెయిట్ చేయించకుండా వారి బాధలను తెలుసుకొని వారి దగ్గర నుండి సమాచారం తీసుకుని వారి ఫోన్ నెంబర్ ని కూడా తీసుకొని ఎస్సై లేనియెడల వారిని తక్షణమే పంపాలని తెలిజేసారు. వచ్చిన ప్రతి పిర్యాడుదారులతో మర్యాదగా మాట్లాడటం ద్వారా చిన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. పోలీస్టేషన్కు వచ్చే పిర్యాదుల ద్వారా ఇన్ఫర్మేషన్ సిస్టం ను డెవలప్ చేసుకోవాలని తెలియజేసారు. వనపర్తి పోలీస్ మీ పోలీస్ అనే నినాదంతో ప్రతి మాటలోనూ ప్రతి పనిలోనూ ప్రతి అడుగులోను మన పోలీస్ సిబ్బంది చూపించాలని అన్నారు.అసాంఘిక , చట్ట వ్యతిరేక పనులు చేసే వారిపైన చట్ట పరమైన మరియు శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ప్రజలతో మరియు గ్రామ పెద్దమనుసులతో దగ్గరయ్యి గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలపై సమాచారాన్ని సేకరించాలని సూచించారు. పెట్రోలింగ్ రాత్రిపూట ఎక్కువగా చేస్తూ దొంగతనాలు జరుగకుండా చూడాలన్నారు. పాత నేరస్తులను యొక్క పనులపై ఒక కంట కనిపెడుతూ ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. మైనర్ డ్రైవింగ్ మీద స్పెషల్ చేపట్టి సోమవారం.వారి తల్లిదండ్రులకు మరియు వాహన యజమానులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మనం డిసిఆర్బి డి ఎస్పీ ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి,వెంకటేశ్వరరావు,స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్,వనపర్తి సీఐ కృష్ణ,కొత్తకోట సీఐ రాంబాబు,ఆత్మకూరు సీఐ శివకుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు శ్రీనివాస్ , జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈదురు గాలి బీభత్సం, రేకుల డబ్బా ధ్వంసం

# సెకన్లలో తప్పిన పెను ప్రమాదం

రూ. 60,000 వరకు ఆస్తి నష్టం

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో మంగళవారం సాయంత్రం ఈదురు గాలి బీభత్సం సృష్టించింది. రైతు బాల్‌రెడ్డి తన వ్యవసాయ అవసరాల కోసం నిర్మించిన రేకుల డబ్బా గాలులకు పూర్తిగా ధ్వంసమైంది. దీంతోపాటు విద్యుత్ లైన్లపై రేకులు పడటంతో పెను ప్రమాదం తప్పింది.ఈ ఘటనలో సుమారు రూ. 60,000 వరకు ఆస్తినష్టం వాటిల్లినట్లు అంచనా. ప్రమాదాన్ని ఎదుర్కొన్న బాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయాన్ని కోరుతున్నారు.



# రైతులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం విఫలం

- **ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు**
- **మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విమర్శించారు. రైతులు ఇబ్బంది పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. వరి కొనుగోలు కేంద్రాలలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రైతులకు సర్కార్ ఇచ్చిన అనేక హామీల మాట నిలబెట్టుకోవడం లో విఫలం అయినా కష్టపడి పంట సాగు చేశారు.చివరకు కొనే దగ్గర రైతంగాం అనేక రకాల అవస్థలకు గురవుతున్నారు.కొనుగోలు విషయం లో ప్రతిరోజు రైతులు ధర్నా చేస్తున్నారు... రోడ్ల పైకి వస్తున్నారు.రాజకీయ పార్టీలు చేస్తున్నవి కావు.స్వచ్ఛందంగా రోడ్ల మీదకు వచ్చి ధర్నా చేస్తున్నారు.పండించిన పంటకొంటాం అన్న సర్కార్ ఎందుకు కొనట్లేదాని రైతులు ప్రశ్నిస్తున్నారు.కొనుగోలు కేంద్రాల దగ్గర పడిగాపులు ఎందుకు కాయల్సి వస్తుంది.. ధాన్యం కాంట వేయడానికి, వేసిన దానిని



మిల్లులకు తరలించడానికి రోజుల తరబడి సమయం పడుతుంది.పది హేను నుండి ఇరవై రోజులు ప్రాసెస్ కంప్లీట్ కావడానికి సమయం పడుతుంది.తీవ్రమైన ఎండలు ఉన్నాయి.ఎందుకు సర్కార్ ఇంత వైఫల్యం చెందుతుంది.ఏం జరుగుతుంది అసలు ??కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు తరలించడం లో ట్రాన్స్పోర్ట్ చాలా కీలకం. బి ఆర్ ఎస్ హాయం లో ట్రాన్స్ పోర్ట్ టెండర్లు పారదర్శకంగా నిర్వహించాము.వాళ్ళు వాహనాలు సకాలంలో పంపించకపోతే టెండర్ రద్దు చేసేవాళ్ళం.ట్రాన్స్పోర్ట్ టెండర్లు వారికి అర్హత లేకున్నా.వాహనాలు లేకున్నా కాంగ్రెస్ కార్యకర్తలకు కట్టబెట్టారు. అందుకే ట్రాన్స్పోర్ట్ వ్యవస్థ కుప్పకూలింది.. గన్ని బ్యాగ్ ల సరఫరా సరిగా లేదు.కొత్తవి ఇవ్వట్లేదు.కిందమీద పడి మిల్లులకు ధాన్యం వెళితే తరుగు తీస్తున్నారు.మిల్లర్లు చెప్పి మరీ తరుగు తీస్తున్నారు.. వారి మీద ప్రభుత్వానికి నియంత్రణ లేదు.ప్రత్యక్షంగా దోపిడీ జరుగుతుంది.వడగళ్ళ వాన పడి పంట నష్టపోతే పరిహారం లేదు.అకాల వర్షానికి ధాన్యం తడిసి కొట్టుకుపోతుంది .దీనికి బాధ్యత ఎవరు వహించాలి.. సర్కార్ కి చీమ కుట్టినట్లు అయినా ఉన్నదా ?రైతులు ఇన్ని రకాల ఇబ్బందులు పడుతుంటే మీరు అందాల పోటిల్లో నిమగ్నం అయి వుంటారా?మంత్రులు రైతులు ఇబ్బందుల పైన ఒక్కనాడు సమీక్షించి సాంత్వాన కల్పించిన దాఖలాలు లేవు.. హెలికాప్టర్ లో తిరుగుతున్న మంత్రులు, రైతుల దగ్గరికి కార్ లల్లో కూడ వెళ్లట్లేదు. రైతులు ఇబ్బందులు కన్పించడం లేదా?ఇదేక్కడి దుర్మార్గం. ఇదేక్కడి అన్యాయం.. రైతులు గగ్గోలు పెడుతున్నారు..కాంగ్రెస్ కి ఓటు వేసి పాపం చేశామని రైతులు చెంపలు వేసుకుంటున్నారు.కొందరు ప్రభుత్వాన్ని మాట్లాడకూడని దుర్భాషలాడుతున్నారు. తక్షణమే తడిసిన, కొట్టుకుపోయిన ధాన్యం కు రైతంగానికి పరిహారం కట్టించాలి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## అభివృద్ధి ,ప్రజల సంక్షేమమే

# కాంగ్రెస్ లక్ష్యం

- **ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు 37ఇండ్లు మంజూరు**
- **ప్రతి పేదోడికి సంక్షేమ పథకాలు అందలన్నదే కాంగ్రెస్ లక్ష్యం**
- **పేదల పెళ్లికి అండగా కాంగ్రెస్.**
- **రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు.**
- **ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన ప్రతి మాట నెరవేరుస్తున్నాం**
- **గత పాలకుల మాటలు తప్ప చేతలు ఎక్కడా కనిపించలేదు.**
- **షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్,తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు యుద్ధ ప్రాతిపదికన పేదలకు గృహ వసతి కల్పించాలనే ఉద్దేశంతో పైలెట్ ప్రాజెక్టు కింద షాద్ నగర్ నియోజకవర్గంలో 3500 గృహాలను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు అందులో భాగంగా కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు 37 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని త్వరలోనే పేదింటి ప్రజల కళ నెరవేరబోతుందన్నారు ప్రతి పేదవాడు కూడా సన్న బియ్యంతో మూడు పూటలా భోజనం చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పేదలకు అందిస్తుందని ఇండ్లు లేని అర్హులైన నీరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు ప్రభుత్వం ఒక మహత్తరమైన కార్యక్రమాన్ని తీసుకుందని షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామంలో ఇండ్లు లేని అర్హులైన పేద ప్రజలకు ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు గత పదేళ్లలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక రోడ్ల మీదకు వచ్చి నిరసనలు చేసిన



సందర్భాలు ఎన్నో ఉన్నాయని కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించిందని అదేవిధంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా ప్రభుత్వం సుమారు నాలుగు లక్షలకు పైగా సబ్సిడీ లోనూ అందిస్తున్నట్లు మీడియా సమావేశంలో వెల్లడించారు పేదింటి పెళ్లికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మందికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు ప్రతిపక్షాలు పదేళ్లలో చేయని అభివృద్ధి అధికారంలోకి వచ్చిన నాటినుండి నేటి వరకు అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా తము పని చేస్తున్నామన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ...

- **తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబు లు.**
- **భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు;**
భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నంచందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం ముష్టికుంట, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.
ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.
హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు.
భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ముష్టికుంట గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 185, బ్రాహ్మణపల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో 53 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# విశ్రాంత ఉపాధ్యాయుని ఓదార్చిన ఆర్జేసి కృష్ణ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం నగరానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు పసుమర్తి రామచంద్ర రావు ను ఆయన భార్య మరణించడం తో మౌంట్ ఫోర్ట్ పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు గుండాల కృష్ణ ఓదార్చారు. ఆయన భార్య కోటి రత్నం బుధవారం మరణించ గా విషయం తెలుసుకున్న కృష్ణ ఆమె పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.అనంతరం సంఘం కార్యదర్శి,కుమారుడు పసుమర్తి ప్రవీణ్ నుపరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమం లో సంఘం ప్రధాన కార్యదర్శి వంజాకు లక్ష్మీ నారాయణ, కోశాధికారి రమేశ్ బాబు, కార్యదర్శులు సంతోష్, తిరుమలరావు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీఐ సామాన్యుల చేతిలో శక్తివంతమైన వజ్రాయుధం

**ఆర్టీఐ ఫోరమ్ వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శిగా బాజ శేఖర్ ఎన్నిక**



వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

ఆర్టీఐ సామాన్యుల చేతిలో ఒక శక్తివంతమైన వజ్రాయుధం లాంటిదని జిల్లా సహాయ కార్యదర్శి బాజ శేఖర్ అన్నారు. సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శిగా బాజ శేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు వనపర్తి జిల్లా అధ్యక్షులు జి.రవికుమార్ అధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా బాజ శేఖర్ మాట్లాడుతూ... సామాన్యుడి చేతిలో వజ్రాయుధమైన సమాచార హక్కు చట్టంపై యువత అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహా చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.యువత విధిగా ఈ చట్టంపై అవగాహన పెంచుకుని గ్రామీణులను చైతన్యం చేయాలని కోరారు.



# మే 20న సార్వత్రిక సమ్మెకు ఆటో యూనియన్ జేఏసీ పిలుపు

ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:

ఖమ్మం జిల్లా సిఐటియు ఆఫీసులో ఆటో , మోటార్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ జేఏసీ సమావేశంలో రోడ్డు రవాణా చట్టం 2019 రద్దు చేయాలి . ఆటో, మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి . కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని , కార్మిక చట్టాలను పరిరక్షించాలని , కనీస వేతనాలు 26,000 గా నిర్ణయించి అమలు చేయాలని , రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం కింద డ్రైవర్ లకు ఉపాధి కల్పించాలని , ఇందిరమ్మ ఇళ్లు కట్టించి డ్రైవర్లకు ఇవ్వాలని , ఇతర ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మే 20వ తేదీన దేశవ్యాప్తంగా అఖిలభారత కార్మిక సంఘాలు , స్వతంత్ర ఫెడరేషన్లు , అసోసియేషన్ ల ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణు , ఏ ఐ ఆర్ టి డబల్యు ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపేందర్ , ఐ ఎన్ టి యు సి పార్లమెంట్ అధ్యక్షులు పాల్వంచ కృష్ణ , ఏఐటీయూసీ ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరబోయిన మోహనరావు , టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ , బి ఆర్ ఎస్ కె వి జిల్లా నాయకులు ఎస్.కె సతర్ మియా , యూనియన్ నాయకులు సలీమ్ , ములర్ , నవీన్ మరియు డ్రైవర్లు పాల్గొని పిలుపునిచ్చారు .






# ఆర్థిక స్వాతంత్ర్యంతో మహిళలకు సొంత అస్తిత్వం సాధ్యం...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- అర్హులకు యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు

ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:

ఆర్థిక స్వాతంత్ర్యంతో మహిళలకు సొంత అస్తిత్వం సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. పాన్ ఇండియా స్థాయిలో 10 జిల్లాలలో అమలు అవుతున్న డిజిటల్ ఇండియా కామన్ సర్వీస్ సెంటర్ ప్రాజెక్టు ను సుగమ్య భారత్ మార్గదర్శకాల్లో భాగంగా ఖమ్మం ను పైలట్ జిల్లా గా ఎంపిక చేసింది. ఇందులో భాగంగా బుధవారం తరుణిహట్ లో నిర్వహిస్తున్న ఎస్బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. వ్యాపార నైపుణ్య శిక్షణ పొందిన వారితో కలెక్టర్ సమావేశమయ్యారు. వివిధ రకాల వ్యాపార శిక్షణలో నేర్చుకొన్న విషయాలను కలెక్టర్ కు వివరించారు. ఎస్.జి.హెచ్. మహిళలు, మోడల్ సిజిఎస్ కేంద్రాలు ఏర్పాటు చేసుకునేందుకు రాజీవ్ యువ వికాసం క్రింద గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యత కల్పించి యూనిట్లు మంజూరు చేయాలని వారు కలెక్టర్ ను కోరారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నేటికీ మన సమాజంలో పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలు అందడం లేదని, అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నప్పటికీ కొంత వివక్ష ఉందని వీటిని నిర్మూలించేందుకు మనమంతా కృషి చేయాలని అన్నారు. మానవ సంబంధాలతో పాటు మహిళలకు సొంత అస్తిత్వం ఉండటం చాలా కీలకమని అన్నారు.

మన బ్యాంకు ఖాతాలో డబ్బులు ఉంటేనే మనకు సొంతంగా అస్తిత్వం ఉంటుందని, మహిళలు ఆర్థికంగా ఇతరులపై ఆధార పడకుండా ఉండేందుకు స్వయం ఉపాధి యూనిట్ స్థాపనకు ఇందిరా మహిళా శక్తి, వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల క్రింద ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. మారుతున్న ప్రపంచం అనుగుణంగా మనమూ మారాలని, ఉద్యోగాల కోసం వేచి చూడకుండా మనమే 10 మందికి ఉపాధి కల్పించేలా ఔత్సాహిక వేత్తలుగా ఎదగాలని అన్నారు.


కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలకు అర్హులైన వారు మండల స్థాయిలోనే దరఖాస్తు చేసుకునేలా ఖమ్మం జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేశామని, మండల స్థాయిలో తహసిల్దార్ ప్రజావాణి జరుగుతుందని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సేవలు అందించే దిశగా ఆలోచన చేయాలని కలెక్టర్ తెలిపారు. సమాజంలో ప్రజలకు ఉన్న సమస్యలను పరిశీలించి వాటిని తొలగించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలను రూపొందిస్తాయని, అర్హులైన వారు వాటిని వినియోగించు కునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

మనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే అవకాశాలను వినియోగించుకుంటూ గొప్ప స్థాయికి ఎదగాలని, ఎదిగిన తర్వాత మన చుట్టూ ఉన్న 10 మంది ఎదిగేందుకు మన వంతు సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు. మనలో ఉన్న సామర్థ్యాన్ని నమ్ముకోవాలని, ఎన్ని కష్టాలు వచ్చినా వాటిని దాటుకొని ఎలా నిలబడాలో ఆలోచించాలని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న రాజీవ్ వికాసం పథకం క్రింద అందరికీ సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. సిటిజన్ సర్వీస్ సెంటర్, జిరాక్స్ షాపులను షీ రాక్స్ పేరిట ప్రతి తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ముందుగా దివ్యాంగ మహిళలచే జిరాక్స్ కేంద్రాలు ప్రారంభిస్తామని, అనంతరం దశల వారీగా కామన్ సర్వీస్ సెంటర్ వద్ద శిక్షణ తీసుకున్న మహిళలకు కూడా కేటాయిస్తామని అన్నారు. అధికారులపై నమ్మకంతో ప్రజలు కార్యాలయాలకు వచ్చేలా సానుకూల దృక్పథ్యంతో జిల్లా యంత్రాంగం పని చేస్తుందని అన్నారు. అనంతరం తరుణీహట్ ఆవరణలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో ఆదనపు డిఆర్డీవో నూరోద్దీన్, ఎస్బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం డైరెక్టర్ సి. చంద్రశేఖర్, బేతోజు హరి కృష్ణ కుమార్, ఫయాజ్, సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

వనపర్తి,తెలంగాణ ముచ్చట్ల:

పెద్దమందడి మండలం వెలటూర్ గ్రామానికి చెందిన మల్లాక్ కృష్ణయ్య కుమారుడు పవన్ కుమార్ , పరిమళ వివాహం బుధవారం ఘనంగా జరిగింది.వివాహ వేడుకకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కుటుంబ కలిసి అభినందించారు.ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండల మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణానికి సన్నాహక సమావేశం

వర్ధన్నపేట,తెలంగాణ ముచ్చట్లు:

వర్ధన్నపేట నియోజకవర్గంలోని పర్వతగిరి, వర్ధన్నపేట టౌన్, వర్ధన్నపేట మండలాలు, 3, 14, 43వ డివిజన్ల పరిధిలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణానికి సంబంధించి సమావేశం గురువారం (15 మే 2025) ఉదయం 11 గంటలకు వర్ధన్నపేట టౌన్‌లోని ఎబిఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నారు.

ఈ సమావేశానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి నాగరాజు, వరంగల్ ఎంపీ కడియం కావ్య, పిసిసి అబ్జర్వర్లు అమీర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొననున్నారు. టీపీసీసీ, డీసీసీ నాయకులు, వివిధ స్థాయి చైర్మన్లు హాజరవుతారు. అధ్యక్ష పదవులకు అభ్యర్థిగా పోటీ చేసేవారు ఆధార్ కార్డు, ఓటర్ ఐడి, రెండు ఫోటోలు జతచేసిన బయోడేటాను అబ్జర్వర్లకు సమర్పించాల్సిందిగా నిర్వాహకులు తెలిపారు. ఈ సమావేశానికి మండల, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, కమిటీ సభ్యులు, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, బూత్ కమిటీలు, మహిళా, యువత, కిసాన్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విభాగాల నేతలు, గ్రామాధ్యక్షులు తదితరులు హాజరు కావాలని కోరారు.



# వేసవి వేడికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారా..?


వేసవి వేడిలో శరీరాన్ని చల్లగా ఉంచే ప్రకృతి సిద్ధమైన డ్రిరక్స్ లలో బత్తాయి జ్యూస్ ప్రత్యేకమైనది. ఇందులో ఉండే విటమిన్ లు, ఖనిజాలు శరీరానికి శక్తిని అందించడమే కాదు.. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ప్రతిరోజూ కొద్ది పాటి బత్తాయి రసం తాగడం వల్ల శక్తి, చర్మ ఆరోగ్యం, హైడ్రేషన్ మెరుగవుతుంది.వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలతో శరీరం నీరసం చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయంలో శరీరాన్ని చల్లగా ఉంచే ప్రకృతిసిద్ధమైన డ్రిరక్ లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో బత్తాయి జ్యూస్ అత్యుత్తమమైనదిగా చెప్పవచ్చు. ఈ పండులో విటమిన్ సి, విటమిన్ ఎ, ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, ఐరన్, ఫైబర్ తోపాటు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇవన్నీ శరీరానికి అవసరమైన మూలకాలు. ప్రతి రోజు బత్తాయి రసం తాగడం వల్ల ఈ పోషకాలు నిత్యం అందుతాయి. వేడి వల్ల శరీరం బలహీనంగా మారినప్పుడు గ్లాసంత బత్తాయి రసం తాగితే తక్షణం శక్తిని తిరిగి పొందే అవకాశం ఉంది. ఇది శరీరాన్ని ఉల్లాసంగా ఉంచుతుంది. వేడి వల్ల ఏర్పడే నీరసం, తలనొప్పి వంటి లక్షణాల నుంచి ఉపశమనం ఇస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల లోపలుండే వేడి తగ్గిపోతుంది. వేసవిలో అధికంగా కనిపించే హీట్ స్ట్రోక్ నుంచి రక్షణ లభిస్తుంది. శరీర ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచే సహజ మార్గాల్లో ఇది ఒకటి. విటమిన్ సి శరీరంలో రోగాలకు ప్రతిఘటించే శక్తిని పెంపొందిస్తుంది. ఈ పండు ద్వారా తీసుకునే జ్యూస్ ఈ శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ కొద్దిపాటి బత్తాయి రసం తాగటం వల్ల మానసిక శక్తి కూడా ఉత్సాహంగా ఉంటుంది. ఈ డ్రిరక్ తాగడం వల్ల చర్మంపై సహజమైన కాంతి కనిపిస్తుంది. వేసవిలో చర్మం పొడిబారే అవకాశం ఎక్కువగా ఉంటే.. బత్తాయి జ్యూస్ తాగడం ద్వారా చర్మం మృదువుగా, ఆరోగ్యంగా మారుతుంది. బత్తాయి రసం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించే గుణాలు ఇందులో ఉన్నాయి. వేసవిలో తక్కువ ఆహారం తీసుకునే సమయంలో జీర్ణక్రియ సహజంగా జరిగేందుకు ఇది ఎంతో మేలు చేస్తుంది. వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచడం, శక్తిని నిలుపుకోవడం, చర్మ ఆరోగ్యం పరిరక్షించుకోవడం కోసం బత్తాయి జ్యూస్ నిత్యం తీసుకోవడం చాలా ఉపయోగకరం. సహజంగా లభించే ఈ రసం తాగడం వల్ల ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుంది.

# కరివేపాకు నమిలి తినడం వలన ఖతర్నాక్ బెనిఫిట్స్..!



కమ్మటి సువానతో కూడిన కరివేపాకు లేనిదే ఏ పోపు పూర్తికాదు..దాదాపు ప్రతి వంటకంలోనూ కరివేపాకును ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా పప్పు, సాంబారు, పులిహోర వంటి వంటకాల్లో తప్పనిసరిగా కరివేపాకు ఉండాల్సిందే..కానీ, చాలా మంది కరివేపాకును సులువుగా తీసిపారేస్తుంటారు. అయితే, కరివేపాకు కేవలం వంటలకు సువాసన కోసం మాత్రమే కాదు..పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తుందని మీకు తెలుసా..? ఉదయాన్నే ఖాళీ కడుపుతో పది కరివేపాకు ఆకుల్ని నమిలి తినటం వల్ల ఖతర్నాక్ బెనిఫిట్స్ ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కరివేపాకును వివిధ రకాలైన వంటల్లో ఉపయోగిస్తారు. చట్నీ, కూరల్లో ఎక్కువగా వాడతారు. కరివేకును ఉదయాన్నే తీసుకోవడం వలన ఖతార్నాక్ బెనిఫిట్స్ ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కరివేపాకు తినడం వలన కొలెస్ట్రాల్ తగ్గుతుంది, ట్రైగ్లిజరాయిడ్ లెవల్స్ తగ్గుతాయి. దీని వలన గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. కరివేపాకు తీసుకోవడం వలన జీర్ణఎంజైములు ప్రేరేపించబడతాయి. దీని వలన జీర్ణశక్తి పెరుగుతుంది, కడుపు ఉబ్బరం తగ్గుతుంది. దీనితో పాటు గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. కరివేపాకులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది దంతాలు, ఎలుకల ఆరోగ్యానికి మంచిది.కరివేపాకు తినడం వల్ల కీళ్ళనొప్పులు, షుగర్ ఉన్నవారిలో ఎముకల నొప్పిని తగ్గించి ఎముకల్ని బలంగా మారుస్తుంది. ఉదయాన్నే కరివేపాకు తినడం వలన జీవక్రియ మెరుగవుతుంది. ఫైబర్, అల్కలాయిడ్స్ ఉండటం వలన టాక్సిన్స్ తగ్గిపోతాయి. దీని వలన శరీర బరువు నియంత్రణలో ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచడంలో కరివేపాకు ఎంతో దోహదం చేస్తుంది. ఇన్సులిన్ సెన్సిటివీటి మెరుగవుతుంది. ప్రతిరోజూ ఉదయాన్నే పరగడపున కరివేపాకుని తింటే మూత్రపిండాల్లో పేరుకుపోయిన వ్యర్థాలు పూర్తిగా తొలిగి వాటి పనితీరు మెరుగవుతుంది. కరివేపాకు వలన జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటం వలన జుట్టు రాలడం, చుండ్రు వంటి సమస్యలు తగ్గుతాయి. కరివేపాకులో విటమిన్ బి12, విటమిన్ ఇ జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి. రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో పచ్చి కరివేపాకు తింటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఇన్ఫెక్షన్స్ దూరమవుతాయి.

# ఏసీలో పిల్లలను పడుకోబెడుతున్నారా..?



వేసవి రాగానే పిల్లల్ని రాత్రివేళలో నిద్రపుచ్చడం తల్లిదండ్రులకు చాలా కష్టంగా అనిపిస్తుంది. అధిక ఉష్ణోగ్రతల వలన పిల్లలు అసౌకర్యంగా ఫీలై నిద్రపోకుండా బాధపడుతారు. అందుకే చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఏసీ గదిలో పడుకోబెడుతారు. అయితే పిల్లలు బాగా సున్నితంగా ఉండే వయస్సులో ఉండటంతో ఏసీ గదిలో పడుకోబెడుతున్నప్పుడు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. ఏసీ గాలి నేరుగా పిల్లలపై పడితే వారి శరీర ఉష్ణోగ్రత అసమతుల్యంగా మారతాయి. దీని వలన పిల్లల్లో రోగనిరోధక శక్తి బలహీనపడే అవకాశాలు ఎక్కువ. అందుకే గాలి దిశను తగినట్లు మార్చి గదిలో చల్లదనం సమానంగా పంచుకునేలా చూడాలి. ఇలా చేయడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉండగలుగుతారు. చిన్నపిల్లలు చలిని ఎక్కువగా ఫీలవుతారు. గది ఉష్ణోగ్రత ఎక్కువగా తగ్గితే జలుబు, దగ్గు, ముక్కు కారడం వంటి సమస్యలు మారతాయి. కనుక గదిలో ఉష్ణోగ్రతను 24శీజ నుండి 26శీజ మధ్య ఉంచితే వారు సురక్షితంగా నిద్రపోవచ్చు. ఏసీ గదిలో పడుకునేటప్పుడు పిల్లలకు కాటన్ దుస్తులు వేయడం మంచిది. ఇవి శరీరానికి ఒత్తిడి లేకుండా ఉండేలా చేస్తాయి. వీటి వలన వారు సౌకర్యంగా ఫీలై త్వరగా నిద్రపోతారు. మరొకవైపు కాటన్ దుస్తుల వాడకం వల్ల చలితో సంబంధిత సమస్యలు కూడా తగ్గిపోతాయి. ఏసీ గదిలో ఉండే వేళ పిల్లలకు సాధారణంగా దాహం అనిపించదు. కానీ శరీరంలోని తేమ తక్కువై డీహైడ్రేషన్ కి దారితీసే ప్రమాదం ఉంటుంది. కనుక వారికి తరచూ మంచినీళ్లు, కొబ్బరినీళ్లు, తాజా పండ్ల రసాలు ఇస్తూ ఉండాలి. ఇవి శరీర తేమను నిలిపి ఉంచడంలో ఉపయోగపడతాయి. ఏసీ గదిలో డోర్లు, కిటికీలు పూర్తిగా మూసేస్తే గాలి ప్రవాహం ఆగిపోతుంది. దీని వలన గదిలోని గాలి శుద్ధి కాని, అశుద్ధిగా మారవచ్చు. ఈ పరిస్థితుల్లో పిల్లలకు శ్వాసకోస సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశముంటుంది. కాబట్టి కొంతమేర కిటికీ లేదా వెంటిలేటర్ తెరిచి ఉంచడం మంచిది. ఏసీ ఫిల్టర్లు ధూళితో నిండిపోతే వాటి ద్వారా వచ్చే గాలి ఆరోగ్యానికి హానికరం. పిల్లలకు డస్ట్ అలర్జీ, దగ్గు వంటి సమస్యలను తెస్తుంది. కనుక వారానికి ఒకసారి అయినా ఫిల్టర్లను శుభ్రం చేయడం చాలా ముఖ్యం. చిన్నపిల్లలను ఏసీ గదిలో ఒంటరిగా ఉంచడం మంచిది కాదు. వారు నిద్రపోయే సమయంలో తల్లిదండ్రులలో ఒకరు వారి పక్కనే ఉండాలి. ఇది అవసరమైన వేళ దుప్పటి కప్పడం, నీళ్లు ఇవ్వడం వంటి వాటిలో ఉపయోగపడతాయి. గది చల్లబడిన తరువాత పిల్లలు నిద్రలోకి వెళ్లిపోయాక ఏసీని ఆఫ్ చేయాలి. దీని వలన సహజ గాలి గదిలోకి ప్రవేశిస్తుంది. దీనితో పిల్లలు చలికి గురవకుండా ఆరోగ్యంగా నిద్రపోతారు. ఏసీ వాడకంలో జాగ్రత్తలు పాటిస్తే పిల్లలకు హాని కలగదు. పై చెప్పిన సూచనలను అనుసరిస్తే వేసవి కాలంలో పిల్లలు చల్లగా, సౌకర్యంగా, ఆరోగ్యంగా నిద్రపోవచ్చు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# అమర వీరుడు సుఖ్‌దేవ్

భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ముగ్గురు అమర వీరుల త్యాగం మరువ లేనిది. పంజాబ్ కేసరి బిరుదాంకితులైన, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు లాలా లజపత్ రాయ్ సైమన్ కమీషన్ కు వ్యతిరేకంగా లాహోర్ లో జరిగిన నిరసన ఊరేగింపులలో ఇంగ్లీషు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్ చేతిలో ఘోరంగా లాఠీ దెబ్బలు తిని, 1928 నవంబరు 17న మరణించారు. ఈ క్రమంలో లజపత్ రాయ్ హత్యకు ప్రతీకారంగా, స్కాట్ ను హతమార్చే వ్యూహం అమలులో పొరపాటున స్కాట్ అనుకుని జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను ముగ్గురికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్, రాజ్‌గురుతో పాటు సుఖ్ దేవ్ థాపర్ ను 1931 మార్చి 23న లాహోరు సెంట్రల్ జైలులో సాయంకాలం ఉరి తీశారు. అలా ఆ ముగ్గురు త్యాగ మూర్తులు అమరులైనారు. సుఖ్ దేవ్ థాపర్ (15 మే 1907 - మార్చి 23, 1931) భారత స్వాతంత్ర్య సమర, ఉద్యమ కారుడు. ఆయన భగత్ సింగ్, రాజ్‌గురుల సహచరుడు. సుఖ్ దేవ్ హిందూస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అనే సంస్థలో ముఖ్యమైన నాయకుడు. లాహోర్ నేషనల్ కాలేజిలో భారత పురాతన ఔన్నత్యాన్ని అధ్యయనం చేయడానికి, ప్రపంచ విప్లవ పరిణామాలు పరిశీలించడానికి ఒక అధ్యయన కేంద్రాన్ని (స్టడీ సర్కిల్) ప్రాంభించాడంటారు. తన సహచరులైన భగత్ సింగ్ , కామ్రేడ్ రామచంద్ర, భగవతీ చరణ్ వోహ్రా లతో కలిసి లాహోరులో "నవ జవాన్ భారత సభ" ప్రారంభించాడు. దేశ స్వాంతంత్ర్యానికి యువతను ఉత్తేజితులను చేయడం, ప్రజలలో హేతు వాదాన్ని పెంపొందించడం, మత వైషమ్యాలను నిరోధించడం, అంటరాని తనాన్ని అరికట్టడం ఆ సంస్థ ఆశయాలు. పండిట్ రామప్రసాద్ బిస్మిల్, చంద్రశేఖర ఆజాద్‌ల ప్రభావం సుఖదేవ్‌పై బలంగా ఉండేది. ఖైదీల పట్ల చూపుతున్న అమానుష విధానాలకు వ్యతిరేకంగా 1929లో జరిగిన నిరాహార దీక్షలో సుఖదేవ్ పాల్గొన్నాడు. 1927లో భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్ లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాలా లజపత్ రాయ్ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహోర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనంగా



సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమిస్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీతో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చనిపోయాడు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవ కారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్ లతో భగత్ సింగ్ చేతులు కలిపాడు. డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొరపాటుగా స్కాట్ అనుకుని, జైగోపాల్ ఆయనను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు.

భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను ప్రచురించారు. ఔఇతీతీఇల్‌శీట జుఇవషబ్‌అశీఅనాలనావల్‌వఅషవనాట ణవఫ్ట్ర అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి. జైలు సూపరింటెండెంట్ సంతకం చేసిన పేపర్‌ను టైమ్స్ ఫ్యాక్ట్ చెక్ గుర్తించి బహిర్గతం చేసి, లాహోర్ లోని పంజాబ్ శాఖలో ఈ పత్రాలను ఇటీవల ప్రదర్శనకు ఉంచారు.1930 అక్టోబర్ 7 న న్యాయ స్థానము తీర్పును వెలువరించింది. తీర్పు 281 పేజీల్లో ఇవ్వబడిరది. విచారణ ఎదుర్కొన్న వారందరికీ వివిధ శిక్షలు ఇవ్వబడ్డాయి. ఉరిశిక్ష: 1.భగత్ సింగ్ 2. సుఖ్ దేవ్ 3. రాజగురులకుబీ అలాగే ఆజన్మాంతర జీవిత ఖైదు: 1.కిశోరీ లాల్ 2. మహావీర్ సింహా (అండమాన్లో 9 రోజులు నిరాహార దీక్ష చేసి అమరుడయ్యాడు. 3. విజయ్ కుమార్ సింహా 4. శివవర్మ 5. గయా ప్రసాద్ 6. జయ దేవ్ కపూర్ 7. కమల్ నాథ్ తివారి లకుబీ అలాగే జీవిత ఖైదు: 1.కుందాన్లాల్ ( 7 సంవత్సరాలు) 2. ప్రేమదత్ ( 5 సంవత్సరాలు)లకుబీ అలాగే అజయ్ ఘోష్, సురేంద్రనాథ్ పాండియ ఇంకా జితేంద్రనాథ్ సన్యాల్ లను విడిచి పెట్టారు. విచారణలో ఉన్న వారందరూ కోర్టులను బహిష్కరించడం వలన తీర్పును లాహోర్ లోని సెంట్రల్ జైలులో వినిపించారు. తమను యుద్ధ ఖైదీలుగా గుర్తించడం ద్వారా ఉరి తీయ కుండా కాల్పుల బృందం చేత హత మార్చాలని జైలులో ఉన్నప్పుడు భగత్ సింగ్ , మరో ఇద్దరు వైస్రాయికి లేఖ రాశారు. క్షమాభిక్ష ముసాయిదా లేఖపై సంతంకం కోసం భగత్ సింగ్ మిత్రుడు ప్రన్నత్ మెహతా ఆయనను ఉరి తీయడానికి నాలుగు రోజుల ముందు మార్చి 20న జైలులో కలిశాడు. అయితే సంతకం చేయడానికి సింగ్ నిరాకరించాడు. మార్చి 23న ఉరి తీసినట్లు జైలు అధికారులు మరణ ధ్రువీకరణ పత్రాన్ని విడుదల చేశారు. అప్పటి సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ వి.ఎన్. స్మిత్ ప్రకారం, భగత్ సింగ్‌ను ముందుగానే ఉరితీశారు. సాధారణంగా ఉదయం 8 గంటలకు ఉరి తీసేవారు. అయితే ఏమి జరిగిందో ప్రజలు తెలుసుకునే లోగానే ఆయన్ను ఉరితీయాలని నిర్ణయించుకుని... సుమారు రాత్రి 7 గంటల ప్రాంతంలో ఉరి తీశారు. తాపర్ సుఖ్ దేవ్, శివరామ్ రాజ్‌గురు లను లాహోర్ సెంట్రల్ జైలులో తర్వాత ఉరి తీశారు. వారి మృత దేహాలను సట్లెజ్ నది ఒడ్డున రహస్యంగా దహనం చేశారు.సుఖ్ దేవ్ ను ఉరి తీయడానికి ముందు, ఆయన మహాత్మా గాంధీకి ఒక లేఖ వ్రాశాడు. విప్లవ మార్గంలో ఉద్యమిస్తున్న వారిపట్ల మహాత్మా గాంధీ అనుసరిస్తున్న ప్రతికూల ధోరణిని ఈ లేఖలో సుఖ్ దేవ్ విమర్శించాడు. సుఖ్ దేవ్‌కు ఉరి శిక్ష వేయడానికి ఆధారమైన ప్రధాన సాక్ష్యం హంసరాజ్ వోహ్రా ఇచ్చాడు. అయితే సుఖ్ దేవ్ స్వయంగా తన నేరాన్ని అంగీకరించాడని వోహ్రా వివరించాడు. ముగ్గురు త్యాగధనుల వీర మరణాలు వృథా కాలేదు, ఎందరో యువకులను భారత స్వాతంత్ర్యో ద్యమము వైపుకు మరల్చింది.




# క్షిపణి వేగంతో బీడీఎల్, మిధానీ షేర్లు

(ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు)

పహల్గాంలో ఉగ్రవాదుల నరమేధానికి ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్రవాద కేంద్రాలపై భారత సైన్యం విజయవంతంగా దాడులు నిర్వహించి, వాటిని నేల మట్టం చేయడమే కాదు.. ముష్కరులనూ అంతమొందించింది. ఈ దాడుల్లో దేశీయంగా ఉత్పత్తి చేసిన ఆయుధాలు, ఆయుధ సామగ్రిని అధికంగా వినియోగించారు. బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులతో పాటు రష్యా నుంచి తెచ్చుకున్న ఎస్ 400 రక్షణ వ్యవస్థతో పాటు సొంతంగా అభివృద్ధి చేసిన ఆకాశ క్షిపణి రక్షణ వ్యవస్థలూ సమర్థంగా వ్యవహరించడంతో.. పొరుగుదేశం కాళ్లబేరానికి రాక తప్పలేదు. దేశీయంగా రక్షణ పరికరాల ఉత్పత్తిని మరింత పెంపొందిస్తామని ప్రధానమంత్రి పేర్కొన్న అనంతరం, స్టాక్‌మార్కెట్లో రక్షణ రంగ కంపెనీల షేర్లకు మదుపర్ల నుంచి భారీ మద్దతు లభించింది.

హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్), మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్ (మిధానీ) షేర్ల ధరలకు రెక్కలు వచ్చాయి. మంగళవారం స్టాక్‌మార్కెట్లో బీడీఎల్ షేరు 11%, మిధానీ షేరు 4% పెరిగాయి. బీడీఎల్ షేరు 4 రోజుల్లోనే దాదాపు రూ.300 పెరిగి, రూ.1,750 స్థాయికి వచ్చింది. బీఎస్ఈలో మంగళవారం గరిష్ఠంగా రూ.1768 ధర పలికినా, చివరికి రూ.175 (11.16%) లాభంతో రూ.1745 ముగింపు ధర నమోదు చేసింది.

మిధానీ షేరు కూడా రూ.11.35 (3.44%) లాభంతో రూ.341.30 ముగింపు ధర పలికింది. హిందుస్థాన్ ఏరోనాటిక్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, కొచ్చిన్ షిప్‌యార్డ్ వంటి ప్రభుత్వ రంగ రక్షణ ఉత్పత్తి సంస్థల షేర్లతోపాటు ప్రైవేటు రంగ రక్షణ సంస్థల షేర్లూ లాభపడ్డాయి.

**ఎగుమతులు పెరిగే అవకాశం**

కొన్నేళ్లుగా కేంద్ర ప్రభుత్వం దిగుమతులను తగ్గించి, దేశీయంగా రక్షణ పరికరాల ఉత్పత్తి భారీగా పెంచాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ముందుకు సాగుతోంది. అందుకే దేశీయ రక్షణ సంస్థలకు కాంట్రాక్టులు, ఆర్డర్లు భారీగా పెరుగుతున్నాయి. హెచ్ఏఎల్, బీడీఎల్, బీఈఎల్ వంటి సంస్థలకు వచ్చే రెండు, మూడేళ్ల కాలానికి సరిపడా ఆర్డర్లు చేతిలో ఉన్నాయి. దేశీయ అవసరాలు తీర్చడంతో పాటు రక్షణ పరికరాలను మన కంపెనీలు ఎగుమతి చేస్తున్నాయి కూడా. యుద్ధ విమానాలను ఇతర దేశాల నుంచి కొనుగోలు చేస్తున్నా.. క్షిపణులు, మిగతా ఆయుధాలు, ఆయుధ సామగ్రి, రక్షణ వ్యవస్థలను సొంతంగా అభివృద్ధి, ఉత్పత్తి చేయడంతో పాటు ఇతర దేశాలకు ఎగుమతి చేయడంపై దృష్టి సారించడం వల్లే ఈ మార్పు వచ్చింది. గత ఆర్థిక సంవత్సరంలో రూ.23,633 కోట్ల రక్షణ ఎగుమతులను మనదేశం నమోదు చేసింది. ఇందులో ప్రైవేటు సంస్థల వాటా రూ.15,233 కోట్లు. 2029 నాటికి 50 దేశాలకు రక్షణ ఎగుమతులు చేయాలని, రూ.50,000 కోట్ల ఎగుమతుల లక్ష్యాన్ని చేరుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది. అందువల్ల కొన్నేళ్ల పాటు రక్షణ రంగ కంపెనీల ఆదాయాలకు కొదవ ఉండకపోవచ్చు. అందుకే స్టాక్‌మార్కెట్లో రక్షణ రంగ కంపెనీల షేర్ల ధరలు ఆకర్షణీయంగా పెరుగుతున్నాయి.

**సొంతంగా ఉత్పత్తి చేసిన ఆయుధాలే**

భారత్ డైనమిక్స్ ఉత్పత్తి చేస్తున్న ఆకాశ్ క్షిపణులను పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల శిబిరాలపైకి భారత సైన్యం, వాయుసేన పెద్దఎత్తున ఉపయోగించినట్లు తెలుస్తోంది. ఈ క్షిపణులు భారీ విధ్వంసం సృష్టించినట్లు రక్షణ శాఖ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

భారత్ ఎలక్ట్రానిక్స్ అభివృద్ధి చేసిన ఆకాశ క్షిపణి రక్షణ వ్యవస్థ వల్ల, పాకిస్థాన్ ప్రయోగించిన క్షిపణులను ముందుగానే గుర్తించి.. ఆకాశంలోనే వాటి పనిపట్టేందుకు వీలుకలిగింది. తద్వారా మనవైపు ఎటువంటి ఆస్తి ప్రాణనష్టం సంభవించకుండా చూశారు.

యుద్ధ విమానాలను అందించడంలో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. సుఖోయ్ (ఎస్‌యూ30), తేజస్ యుద్ధ విమానాలను ఈ సంస్థ అసెంబుల్ చేస్తోంది. కొన్ని ఇతర యుద్ధ విమానాల నిర్వహణ బాధ్యతా ఈ సంస్థదే.

యుద్ధ నౌకలు, పెట్రోలింగ్ నౌకలను కొచ్చిన్ షిప్‌యార్డ్, మాజగాన్ డాక్ షిప్ బిల్డర్స్, గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ వంటి సంస్థలు తయారు చేస్తున్నాయి. ప్రైవేటు రంగంలోని పరాస్ డిఫెన్స్, అస్త్ర మైక్రోవేవ్, కళ్యాణి ఫోర్జ్ వంటి సంస్థలు ఆయుధ సామగ్రి, విడిభాగాలు, రక్షణ వ్యవస్థలను ఆవిష్కరిస్తున్నాయి.

# ఫ్రీ ట్రేడ్ భారత్‌కు నష్టదాయకం



అమెరికా ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కోరుతున్నది, మోడీ ప్రభుత్వం అందుకు సిద్ధపడిరది. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్ ఇప్పటికే చర్చలు జరిపి వెళ్లారు. అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ ద్వైపాక్షిక ఒప్పందంలో వ్యవసాయాన్ని మినహాయించేందుకు వీలు లేదని స్పష్టం చేశారు. ఫ్రీ ట్రేడ్ ఒప్పందం జరిగితే, అమెరికా వ్యవసాయ ఉత్పత్తులన్నీ సుంకాలు లేకుండా దిగుమతి చేసుకోవలసి ఉంటుంది. పాలు, పాల పొడి, సోయా బీన్స్, కాఫీ, మొక్కజొన్న, గోధుమలు, బియ్యం, పప్పులు, నూనె గింజలు, పత్తి, ఎథనాల్ దిగుమతులలో ఉంటాయి. జన్యు మార్పిడి విత్తనాలు, పండ్లు, కూరగాయలు, ప్రాసెసింగ్ చేసిన ఆహార పదార్థాలు దిగుమతులు అవుతాయి. ఎరువులు, డీజిల్‌పై ఇస్తున్న సబ్సిడీలు తగ్గించాలని కూడా అమెరికా కోరుతున్నది. అమెరికాలో బ్లూ బాక్స్, అంబర్ బాక్స్, గ్రీన్ బాక్స్‌ల పేరుతో రైతులకు వ్యవసాయ పెట్టుబడులలో 50 శాతం వరకు సబ్సిడీలు ఇస్తారు. మన ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు అన్నీ కలిపి 3 శాతం మించి లేవు. అందువల్ల మన పంటల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువ. ఎరువులు, డీజిల్‌పై సబ్సిడీలు తగ్గిస్తే మన పంటల ఉత్పత్తి ఖర్చులు మరింత పెరుగుతాయి. 50 శాతం సబ్సిడీలు పొందుతున్న అమెరికా రైతులతో హీనమైన సబ్సిడీలు పొందుతూ పంటలు పండిస్తున్న మన రైతులు పోటీ పడాల్సి వస్తుంది. అది సాధ్యం అయ్యేది కాదు, ఈ పోటీలో మన పంటలు ధరలు పడిపోయి మన రైతులు దివాళా తీయడం తప్ప వేరే మార్గం ఉండదు. విదేశీ, స్వదేశీ కంపెనీలు, ఎగుమతి, దిగుమతి వ్యాపారులు కుమ్మక్కై ధరలు తెగ కోసి లాభాలు గడిరచడానికి ఉపయోగపడుతుంది.

మన ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేయాలన్నది అమెరికా విధిస్తున్న మరొక షరతు. ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాల నిమిత్తం ప్రభుత్వం కొనుగోలు చేసి నిల్వ ఉంచుతుంది. ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా కొనుగోలు ఉండడానికి, కొంతవరకు వ్యాపారులు మార్కెట్ రేట్లు తెగ్గోయడానికి వీలు లేకుండా ఉంది. ప్రభుత్వ సంస్థలు కొనుగోలు బాధ్యత నుండి తప్పుకుంటే వ్యాపారుల ఇష్టారాజ్యం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధి రద్దు చేసింది. ప్రభుత్వ సంస్థలు కొనుగోళ్ళు చేయడం లేదు. ఫలితంగా ఈ ఏడాది రైతులు పండిస్తున్న మన పంటల ధరలన్నీ పడిపోయాయి. మిర్చి, పొగాకు, ధాన్యం, మినుములు, పత్తి, జీడి పిక్కలు, కోకో గింజల ధరలు గత ఏడాదికన్నా సగానికి సగం తగ్గించుకోవడం, లేదా అసలు కొనకపోవడం చూస్తున్నాము. అగ్రిమెంట్ రాకముందే ఇలా ఉంటే అగ్రిమెంట్ వస్తే ఎలా ఉంటుందో ఊహించాలంటేనే పరిస్థితి భయానకంగా ఉంది. అమెరికా కంపెనీలపై వ్యాజ్యాలు వేసే విధానం రద్దు చేయాలన్నది అగ్రిమెంట్‌లో అమెరికా కోరుతున్న మరొక షరతు. ఇప్పటికే బహుళజాతి కంపెనీలకు లొంగిన భారత ప్రభుత్వం విత్తన చట్టాన్ని పక్కన పెట్టింది. ప్రత్తి పంటకు మాత్రమే ఉన్నది. నాసిరకం విత్తనాల వల్ల రైతులు నష్టపోతే కోర్టుకు వెళ్లే అవకాశం ఉంది. ఈ అవకాశం ఉండగానే కంపెనీలు కోర్టు తీర్పులకు సైతం లెక్కచేయకుండా రైతులను ముప్పతిప్పలు పెడుతున్నాయి. కోర్టుకు వెళ్లే అవకాశం లేకుండా చేస్తే కంపెనీల ఇష్టారాజ్యం అవుతుంది. నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారకాలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తాయి.

కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన పత్రం విడుదల చేసింది. పత్రం విడుదల చేసిన 15 రోజుల లోపల అభ్యంతరాలు ఉంటే తెలియజేయమని చెప్పింది. ఈ పత్రాన్ని పరిశీలిస్తే రెండు అంశాలు స్పష్టం అవుతున్నాయి. 2020లో అప్రజాస్వామికంగా తెచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాల స్థానంలో కార్పొరేట్ల దోపిడీకి అనుకూలమైన విధానాలను దొడ్డి దారిన అమలుకు పూనుకోవడం. విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీలు మన వ్యవసాయ మార్కెట్లలో స్వేచ్ఛగా ప్రవేశించి అయిన కాడికి మన రైతాంగాన్ని దోపిడీ చేయడం. ఇప్పుడున్న మార్కెట్ చట్టానికి 12 సవరణలు చేసింది. సవరణలు అన్నీ విదేశీ, స్వదేశీ, కార్పొరేట్ శక్తులు, ఎగుమతి దిగుమతి వ్యాపారులు మన వ్యవసాయ మార్కెట్లలో స్వేచ్ఛగా జొరబడి మన రైతులను దోపిడీ చేయడానికి వీలు కల్పించేవే. ఎగుమతి దిగుమతి దారులు, ప్రాసెసింగ్ కంపెనీలు మనకున్న సంస్థగత మార్కెట్ యార్డులు, ఎఫ్‌సిఐ, సిడబ్ల్యూసి, వేర్‌హౌసింగ్ గోడౌన్లను స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి వీలు కల్పించేవే. ఇప్పటికే 2 లక్షల టన్నులు నిల్వ సామర్థ్యం కలిగిన గోడౌన్లు అదానికి అప్పగించారు. ఈ విధానం ప్రకారం పంటలకు మద్దతు ధరల విధానం ఉండదు. రైతులు తమ పంటలను కంపెనీల, వ్యాపార వర్గాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి అమ్ముకోవాల్సి రావడం తప్ప గత్యంతరం ఉండదు. ప్రభుత్వ ఏజెన్సీలేవీ మార్కెట్లో కొనుగోలు చేయవు. ఈ విధానాలు రద్దు చేసిన చట్టాల కన్నా మరింత ప్రమాదకరమైనవి.

సరళీకరణ విధానాల పుణ్యమా అని వ్యవసాయ రంగం సంక్షోభానికి గురైంది. రైతు పండిరచిన పంటలకు మద్దతు ధరలు లేకుండా పోయాయి. ఫలితంగా రైతాంగం రుణగ్రస్తులయ్యారు. మద్దతు ధరల కన్నా తక్కువకు అమ్మడం, కొనడం వలన రైతాంగం ఏటా రూ.2 లక్షల కోట్లు కోల్పోతున్నారని అంచనా. దేశంలో రైతు సంఘాలు చేసిన పోరాట ఫలితంగా డాపప స్వామినాథన్ కమిషన్ ఏర్పడిరది. స్వామినాథన్ కమిషన్ వ్యవసాయ సంక్షోభం పరిష్కారానికి అనేక విలువైన సూచనలు చేసింది. ఆ సూచనలలో అత్యంత కీలకమైనది రైతు పండిరచిన పంటలకు మద్దతు ధరలు కల్పించడం. స్వామినాథన్ సమగ్ర ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి పంటల ధరలు నిర్ణయించాలని, ఆ ధరల అమలుకు పటిష్టమైన చట్టం చేయాలని సూచించారు. దానిని సి2 ప్లస్ 50 శాతం ఫార్ములాగా పేర్కొన్నారు. దేశంలోని రైతు సంఘాలు సి2 ప్లస్ 50 శాతం ఫార్ములా అమలు కోసం, రైతు రుణ విముక్తి కోసం పోరాటం సాగించిన క్రమంలో బిజెపి ఎన్నికలలో అమలుకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చాక మోసగించింది. రైతులు కోరుతున్న చట్టాలకు మారుగా కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు మూడు నల్ల చట్టాలను తెచ్చింది. 13 మాసాల రైతాంగ పోరాట ఫలితంగా అవి రద్దయ్యాయి. ఆ సందర్భంగా రైతు సంఘాలకు రాత పూర్వకంగా ఇచ్చిన హామీని తుంగలో తొక్కి కార్పొరేట్ అనుకూలమైన విధానాలతో వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం రూపొందించింది. బిజెపి ప్రభుత్వం భారత రైతాంగానికి ద్రోహం చేసింది. వ్యవసాయ రంగాన్ని విదేశీ, స్వదేశీ, కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన పత్రం.

దానితో పాటు మొత్తం మన వ్యవసాయ రంగాన్ని అదాని, అంబానీలకు, సింజెంటా, పైనీర్, కార్గిల్, బేయర్, డూపాంట్ తదితర కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి సిద్ధం అవుతుంది. 'ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్, వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం' అమలైతే మన వ్యవసాయ రంగాన్ని బహుళజాతి కంపెనీల కబంధ హస్తాలకు అప్పగించడమే. నల్లచట్టాలను విధానం రద్దు చేయడం కోసం గతంలో 13 నెలలు పోరాడి ఎలా రద్దు చేయించుకున్నామో సి2 ప్లస్ 50 ధరల కోసం, రుణ విమోచన చట్టం కోసం అంతకన్నా మిన్నగా పోరాడాల్సిన అవసరం ఉంది. అందుకుగాను రైతాంగం, కౌలురైతులు, వ్యవసాయ కార్మికులు సన్నాహం కావాల్సి ఉంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




## ఓటీటీలో 'తుడరుమ్'.. కాస్త ఆగాల్సిందే



ఈ రోజుల్లో సౌత్ ఇండియన్ సినిమాలన్నీ దాదాపుగా థియేటర్లలో విడుదలైన నెల రోజులకే ఓటీటీలోకి వచ్చేస్తున్నాయి. ఏవో కొన్ని పాన్ ఇండియా సినిమాలకు తప్ప నెల రోజులకు మించి విండో ఉండట్లేదు. కొన్ని సినిమాలను మూడు వారాలకే ఓటీటీలోకి తీసుకొస్తున్న సందర్భాలు కూడా ఉంటున్నాయి. థియేటర్లలో డిజాస్టర్ అయ్యాక ముందు చేసుకున్న ఒప్పందాన్ని రివైజ్ చేసి ఇంకా ముందే డిజిటల్‌గా రిలీజ్ చేసిన సినిమాలున్నాయి. ఐతే అరుదుగా కొన్ని సినిమాల విషయంలో మాత్రం డిజిటల్ రిలీజ్ వాయిదా పడుతుంటుంది. థియేటర్లలో బాగా ఆడుతుండడంతో ఒప్పందాలు మార్చి.. కొంచెం ఆలస్యంగా ఓటీటీలో రిలీజ్ చేస్తుంటారు. గత ఏడాది చాలా పెద్ద హిట్ అయిన 'అమరన్' సినిమా విషయంలో ఇలాగే చేశారు. రెండు వారాలు ఆలస్యంగా ఓటీటీలో రిలీజ్ చేశారు. ఇప్పుడు మరో చిత్రం ఇదే బాటలో నడవబోతోంది. మలయాళంలో ఇటీవల బ్లాక్ బస్టర్‌గా నిలిచిన మోహన్ లాల్ సినిమా 'తుడరుమ్'ను ముందు అనుకున్నట్లు ఈ నెల చివరి వారంలో డిజిటల్‌గా రిలీజ్ చేయట్లేదు. గత నెల 25న పెద్దగా అంచనాలు లేకుండా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం.. అదిరే టాక్ తెచ్చుకుని అద్భుతమైన వసూళ్లు రాబట్టింది. రూ.200 కోట్ల వసూళ్లకు ఆ సినిమా చేరువగా ఉంది. ఒక్క కేరళలోనే వంద కోట్ల వసూళ్లతో ఆల్ టైం రికార్డు కూడా నెలకొల్పింది. విడుదలైన మూడో వారంలోనూ సినిమా జోరు తగ్గట్లేదు. దాని ఊపు చూస్తే ఇంకో రెండు వారాలు మంచి వసూళ్లు రాబట్టేలా ఉంది.

## హాయ్ నాన్న దర్శకుడికి విజయ్ 'ఎస్' ?





మొన్నటి ఏడాది నాని హాయ్ నాన్నతో ఎమోషనల్ హిట్టు కొట్టిన దర్శకుడు శౌర్యువ్ కొత్త సినిమా ఎవరితో చేస్తాడనే సస్పెన్స్ ఇప్పటిదాకా కొనసాగుతూనే ఉంది. సంవత్సరం దాటిపోయినా ఎలాంటి అప్డేట్ లేకపోయింది. జూనియర్ ఎన్టీఆర్ కోసం ఒక పవర్ ఫుల్ సబ్జెక్టు సిద్ధం చేసుకున్న శౌర్యువ్ దాని కోసం శతవిధాలా ప్రయత్నించాడు కానీ తారక్ డేట్స్ ఇప్పట్లో దొరికేలా లేకపోవడంతో ఇప్పుడు రూటు మార్చుకుని అదే కథని విజయ్ దేవరకొండతో తెరకెక్కించే ప్లాన్ లో ఉన్నాడని సమాచారం. రౌడీ జనార్ధనా, మైత్రి మూవీ మేకర్స్ తీస్తున్న ప్యాన్ ఇండియా మూవీ తర్వాత ఇదే ఉండొచ్చని లేటెస్ట్ అప్డేట్. ఇప్పటికైతే అధికారిక సమాచారం లేదు కానీ చర్చలు దాదాపుగా కొలిక్కి వచ్చాయట. గతంలో గౌతమ్ తిన్ననూరి చెప్పిన స్టోరీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి అనౌన్స్ మెంట్ స్టేజి లో రామ్ చరణ్ డ్రాపైన సంగతి తెలిసిందే. దాంతో అతను విజయ్ దేవరకొండతో చేతులు కలిపాడు. అదే కింగ్ డమ్. రెండూ ఒకే కథేనని సన్నిహిత వర్గాల మాట. ఇప్పుడు తారక్ నో అనుకున్న ప్రాజెక్టుని సైతం రౌడీ హీరో టేకప్ చేయడం ఆసక్తి రేపుతోంది. బ్యానర్ తదితర వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది కానీ బుచ్చిబాబు ఇప్పుడు తీస్తున్న పెద్ది కూడా ఒకప్పుడు జూనియర్ కు చెప్పిందేననే ప్రచారాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. సరే ఎవరికి రాసిపెట్టింది వాళ్లకు చెందుతుందనే తరహాలో ఇంతకు ముందు ఎన్నో బ్లాక్ బస్టర్లు ఒక హీరో నుంచి ఇంకో హీరోకు మారిపోవడం చూస్తూనే ఉన్నాం. యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో శౌర్యువ్ రాసుకున్న స్క్రిప్ట్ చాలా డిఫరెంట్ గా ఉంటుందట.

## బాలయ్యని మెప్పించిన తమిళ దర్శకుడు ?

ఇటీవలే అజిత్‌కి గుడ్ బ్యాడ్ అగ్లీ రూపంలో బ్లాక్ బస్టర్ ఇచ్చిన దర్శకుడు ఆధిక్ రవిచంద్రన్ ఇటీవలే బాలకృష్ణకో కథ చెప్పారనే ప్రచారం చెన్నై వర్గాల్లో జోరుగా జరుగుతోంది. పాయింట్ నచ్చిందని, ఫుల్ నెరేషన్ విన్నాక నిర్ణయం తీసుకుందామని ఇద్దరూ అనుకున్నట్టుగా వాటి సారాంశం. నిజానికి అజిత్ తోనే ఆధిక్ మరో మూవీ ప్లాన్ చేసుకున్నాడు. కాకపోతే వెంటనే కార్యరూపం దాల్చడం గురించి అనుమానాలున్నాయి. తన వింటేజ్ హీరోయిజంని అభిమానులకు నచ్చేలా చూపించిన ఇతని మీద అజిత్ కు విపరీతమైన నమ్మకం వచ్చేసింది. సిరుత్తై శివలాగా వరసగా ఛాన్సులివ్వడానికి రెడీగా ఉన్నారట. వినడానికి బాగానే ఉంది ఆధిక్ రవిచంద్రన్ ది డిఫరెంట్ స్టైల్. మన ప్రేక్షకులకు అంత ఈజీగా కనెక్ట్ అవ్వవు. ఒరిజినల్ వెర్షన్లు ఎలా ఆడాయనేది పక్కనపెడితే మార్క్ ఆంటోనీ, గుడ్ బ్యాడ్ అగ్లీ రెండూ తెలుగులో డిజాస్టరయ్యాయి. ఎక్కువగా ఎలివేషన్లు, ట్విస్టింగ్ స్క్రీన్ ప్లే మీద ఆధారపడే ఈ యువ దర్శకుడు బాలయ్య స్వాగ్ ని ఎలా ఒడిసిపట్టుకుంటాడనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతానికి గాసిప్ స్టేజిలోనే ఉంది కాబట్టి నిర్ధారణ చెప్పలేం. అఖండ 2 అయ్యాక బాలకృష్ణ వెంటనే గోపీచంద్ మలినేని సినిమాతో బిజీ కాబోతున్నారు. ఆ తర్వాత ఆదిత్య 999 మ్యాక్స్ సిద్ధంగా ఉంటుంది. అనిల్ రావిపూడి కూడా ఒక స్టోరీ సిద్ధం చేస్తున్నారట. ఇంత టైట్ షెడ్యూల్‌లో బాలయ్య తమిళ దర్శకుడికి ఛాన్స్ ఇవ్వడం విశేషమే. ఫ్యాన్స్ కోణంలో చూస్తే ఇలాంటి కలయికలు జరగడం అవసరమే. అఖండ నుంచి బాలకృష్ణ గేరు మార్చి కొత్త తరం దర్శకులతో సినిమాలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.







## వీరమల్లు విడుదలకు ముహూర్తం కుదిరింది

వాయిదాల మీద వాయిదాలతో అభిమానుల సహనానికి పెద్ద పరీక్ష పెడుతూ వచ్చిన హరిహర వీరమల్లు విడుదల తేదీ వ్యవహారం చివరి ఘట్టానికి చేరుకున్నట్టు లేటెస్ట్ అప్డేట్. డిస్ట్రిబ్యూటర్స్ నుంచి వస్తున్న విశ్వసనీయ సమాచారం మేరకు జూన్ 13 ఈ ప్యాన్ ఇండియా మూవీ రిలీజ్ చేసేందుకు నిర్మాత ఏఎం రత్నం ఏర్పాట్లు మొదలుపెట్టినట్టు సమాచారం. బయ్యర్ల దగ్గర బిజినెస్ డీల్స్ పూర్తి చేయడానికి రిలీజ్ డేట్ కీలకం కాబట్టి ఆ మేరకు నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. ముందు జూన్ మొదటి వారమే అనుకున్నారు కానీ టైం సరిపోదనే ఉద్దేశంతో రెండో వారానికి షిఫ్ట్ అయినట్టు ఇన్ సైడ్ న్యూస్. ఒకరకంగా ఇది మంచి డేటే. ఎందుకంటే ఫస్ట్ వీక్ లో కమల్ హాసన్ తగ్ లైఫ్ వస్తుంది. జూన్ 20 కుబేర ఉంది. ఆపై వారం 27 కన్నప్ప దిగుతాడు. సో ఉభయకుశలోపరి సూత్రం ప్రకారంగా ఇది సేఫ్ గేమ్ అవుతుంది. పాజిటివ్ టాక్ వస్తే పవన్ ఎంతలేదన్నా రెండు వారాలకు పైగానే స్ట్రాంగ్ రన్ రాబడతాడు. బ్లాక్ బస్టర్ అనిపించుకుంటే నెల రోజులు నిశ్చింతగా ఉండొచ్చు. టీమ్ అయితే ఆ నమ్మకంతోనే ఉంది. ప్రస్తుతం ట్రైలర్ కట్ పనులు జరుగుతున్నాయి. ఆర్ఆర్ఆర్ కన్సర్ట్ కోసం లండన్ వెళ్లిన కీరవాణి తిరిగి రాగానే రీ రికార్డింగ్ మొదలుపెట్టాలి. విడుదల తేదీకి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సో హరిహర వీరమల్లు పార్ట్ 1 స్పిరిట్ వర్సెస్ స్వోర్డ్ కు రంగం సిద్ధమైనట్టే. ఓజి ఎలాగూ సెప్టెంబర్ లో వచ్చే సూచనలు ఉన్నాయి కనక మధ్యలో మూడు నెలల గ్యాప్ సరిపోతుంది.

## శ్రీవిష్ణుకి కలిసొస్తున్న 'నో ఈవెంట్' సెంటిమెంట్

సైలెంటుగా వచ్చి సింగిల్ గా కలెక్షన్లు కొల్లగొడుతున్న శ్రీవిష్ణు మరో హిట్టుని ఖాతాలో వేసుకున్నాడు. పోటీలేని అవకాశాన్ని బ్రహ్మాండంగా వాడుకుని మొదటి వారం కాకుండానే పదిహేను కోట్ల గ్రాస్ దాటేసి ఇంకో సూపర్ వీకెండ్ కోసం ఎదురు చూస్తున్నాడు. కాంపిటీషన్ లో ఉన్న శుభం కన్నా చాలా మెరుగ్గా సింగిల్ వసూళ్లు ఉండగా ముందే ఊహించినట్టు జగదేకవీరుడు అతిలోకసుందరి రీ రిలీజ్ ప్రభావం మొదటి రెండు మూడు రోజులైతే కనిపించింది. వారాంతం కాగానే చిరు శ్రీదేవి సెలవు తీసుకోగా సింగిల్ ఇంకా బలంగా ఊపందుకుంది. టీమ్ ప్రమోషన్ల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా పరుగులు పెడుతోంది. ఇదిలా ఉండగా సింగిల్ కు విడుదలకు ముందు ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయలేదు. సాధ్యపడలేదో లేక టైం తక్కువనుకున్నారో ఏమో కానీ ఫన్ బ్లాస్ట్ పేరుతో చిన్న వేడుక నిర్వహించి టీమ్ సభ్యులు పరిమిత ఆహ్వానితుల మధ్య సెలబ్రేషన్ చేసుకున్నారు. ఇంతకు ముందు సామజవరగమనకు సైతం ప్రీ రిలీజ్ చేయలేదు. విచిత్రంగా ఈ రెండు సినిమాలు విజయం సాధించడం గమనార్హం. అయితే మధ్యలో స్వాగ్ కి వేడుక జరిగింది. బాక్సాఫీస్ ఫలితం తెలిసిందే. ప్రతిసారి ఇలాగే జరుగుతుందని కాదు కానీ కాకతాళీయంగా సామజవరగమన, సింగిల్ రెండిరటికి ఇలా జరగడం, ఒకే రిజల్ట్ అందుకోవడం విచిత్రమే. ఫైనల్ రన్ ఇంకా దూరంగా ఉంది కనక శ్రీవిష్ణు బిజినెస్ కోణంలో చూసుకుంటే పెద్ద ఫిగర్లనే నమోదు చేయబోతున్నాడు. వెన్నెల కిషోర్ తో పండిరచిన కామెడీ యూత్ ని బాగా ఆకర్షిస్తోంది.





## అంచనాలు తగ్గించుకున్న సితారే



అమీర్ ఖాన్ గంపెడాశలు పెట్టుకున్న సితారే జమీన్ పర్ ట్రైలర్ విడుదలయ్యింది. రిలీజ్ డేట్ ఇంకా నెల రోజులకు పైగానే ఉన్నా హైప్ ప్లస్ బిజినెస్ కోసం అమీర్ చాలా త్వరగా వదిలేశారు. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించగా ఫ్యాన్స్ లో దీని మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. మూడున్నర నిమిషాల సుదీర్ఘమైన ట్రైలర్ లో కథ మొత్తం చెప్పేశారు. తన ప్రవర్తన కారణంగా బాస్కెట్ బాల్ కోచ్ కు కోర్టు విచిత్ర శిక్ష విధిస్తుంది. అదేంటంటే మానసిక ఎదుగుదల సరిగా లేని ఒక బృందానికి కోచింగ్ ఇవ్వడం. ఇష్టం లేకపోయినా బాధ్యతను తీసుకున్న సదరు కోచ్ కు మొదటి రోజు నుంచే చుక్కలు కనిపిస్తాయి. చిత్ర విచిత్రంగా ఉన్న వాళ్ళ ప్రవర్తనలను ఒక తాటిపైకి తీసుకొచ్చి మ్యాచ్ ఎలా గెలిపించాడనే పాయింట్ మీద సితారే జమీన్ పర్ నడుస్తుంది. కాన్సెప్ట్ పరంగా చూస్తే తారే జమీన్ పర్, చెక్ దే ఇండియా, దంగల్ లాంటి చాలా సినిమాల షేడ్స్ ఇందులో కనిపించాయి. కాకపోతే ఇక్కడ మెంటల్ డిసేబుల్డ్ కాన్సెప్ట్ తప్ప మిగిలిన డ్రామా అంతా చాలాసార్లు చూసినట్టే అనిపిస్తుంది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఇవే తరహా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆర్టిస్ట్ గా అమీర్ తనవరకు న్యాయం చేసేలా ఉన్నా కంటెంట్ మాత్రం పాత సీసాలో కాసింత కొత్త సారాలా కనిపిస్తున్న మాట వాస్తవం .బాలీవుడ్ బాక్సాఫీస్ కు అమీర్ ఖాన్ కొత్త ఉత్సాహం తెస్తాడనే ఆశతో బయ్యర్లు ఎదురు చూస్తున్నారు. చావా తర్వాత మళ్ళీ ఆ స్థాయి సక్సెస్ దక్కలేదు. తర్వాత వచ్చినవి అంతంత మాత్రంగా ఆడాయి. కేసరి చాప్టర్ 2, రైడ్ 2 కొంత వరకు బాగానే వెళ్తున్నా వంద కోట్లు దాటేందుకు కిందా మీద పడ్డాయి కనక వాటిని ఇండస్ట్రీ హిట్స్ గా పరిగణించలేని పరిస్థితి.

## బబ్లీగా ఉండే క్యారెక్టర్‌లో కనిపిస్తా

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ హీరోలుగా నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ భైరవం. విజయ్ కనకమేడల దర్శకత్వంలో శ్రీ సత్యసాయి ఆర్ట్ బ్యానర్ పై కె.కె. రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ అధినేత డా. జయంతిలాల్ గడా సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా అదితి శంకర్, ఆనంది, దివ్యా పిళ్ళై నటిస్తున్నారు. భైరవం మే 30న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అదితి శంకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ''ఈ సినిమాలో బబ్లీగా ఉండే క్యారెక్టర్‌లో కనిపిస్తాను. ఇది నా ఒరిజినల్ క్యారెక్టర్‌కి దగ్గరగానే ఉంటుంది. ఈ మల్టీస్టార్ సినిమాలో నటించడం మరచిపోలేని అనుభూతినిచ్చింది. హీరోలు బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్‌లు తమిళ్ మాట్లాడతారు. దీంతో ఈ సినిమాలో నటించడం సులభంగా అనిపించింది. ముగ్గురు హీరోలు అద్భుతంగా నటించారు. శ్రీ చరణ్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. నాకు డ్యాన్స్ చాలా ఇష్టం. ఇందులో రెండు డాన్సింగ్ నెంబర్స్ ఉన్నాయి. ఆ రెండు కూడా నాకు ఫేవరెట్. నిర్మాత రాధమోహన్ ప్రతిరోజు సెట్‌కి వచ్చేవారు. షూటింగ్‌ని చాలా ఎంజాయ్ చేసేవారు. విజయ్ కనకమేడల చాలా మంచి క్లారిటీ ఉన్న డైరెక్టర్. ఆయనకు ఆర్టిస్టుల నుంచి ఎలాంటి నటనను రాబట్టుకోవాలో తెలుసు''అని అన్నారు.





## తొలి ప్రయత్నంలోనే భారీ సక్సెస్

హీరోయిన్లు నిర్మాతలుగా మారడం కొత్తేమి కాదు. సావిత్రి కాలం నుంచే ఉన్నది ఆ ట్రెండ్. కానీ చాలామంది అగ్ర కథానాయికలు నిర్మాతలుగా మారి చేతులు కాల్చుకున్నారు. ఎంతో నష్టపోయారు. నిర్మాణం గురించి అవగహన లేకపోవడం, విపరీతంగా ఖర్చు పెట్టడం, నమ్మి బాధ్యతలు అప్పచెప్పితే వాళ్ళు మోసం చెయ్యడం వంటి కారణాల వల్ల సావిత్రి, జయసుధ, సౌందర్య.. ఇలా ఎందరో నష్టపోయారు. తాజాగా సమంత నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టింది. అయితే, ఆమె తాను ఎంతో తెలివైన దానిని అని నిరూపించుకుంది. స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం నిర్మాతగా భారీ సక్సెస్‌ను అందుకున్నారు. ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ అనే తన సొంత బ్యానర్ మీద నిర్మించిన తొలి చిత్రం 'శుభం'. ఈ మూవీ మే 9వ తేదీన విడుదలై సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతోంది. ఇప్పటికే ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి స్పందన లభించింది. మంచి కలెక్షన్లు వస్తున్నాయి. ఇక సినిమాకి మంచి ప్రశంసలు దక్కాయి. మంచి రివ్యూస్ వచ్చాయి. మొత్తానికి నిర్మాతగా సమంత మంచి సక్సెస్‌ను అందుకుంది. ఈ చిత్రంలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండేపూడి, వంశీధర్ గౌడ్ తదితరులు నటించారు. ఈ సినిమాలో సమంత అతిథి పాత్రలో మెరిసిన సంగతి తెలిసిందే.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# ఉప్పల్‌కు మొండి చెయ్యి

భారత్ పాకిస్థాన్ దేశాల మధ్య నెలకొ న్న ఘర్షణ వాతావరణం నేపథ్యం లో ఐపిఎల్ సీజన్ 2025ను భారత క్రికెట్ బోర్డు (బిసిసిఐ) మ ధ్యలోనే నిలిపి వేసింది. అయితే యుద్ధ మేఘాలు తొలగిపోయి ఇరు దేశాల మధ్య సయోధ్య కుదరడంతో ఐపిఎల్‌ను తిరిగి నిర్వహించాలని బిసిసిఐ నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం రీషెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. టోర్న మెంట్‌లో మిగిలిన 17 మ్యాచ్‌లను నిర్వహించేందుకు బిసిసిఐ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఐపిఎల్ మధ్యలో ఆగిపోయే సమయానికి హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మూడు మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. ఇందులో ఒకటి లీగ్ మ్యాచ్ కాగా, మరో రెండు ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఉన్నాయి. కానీ, తాజా షెడ్యూల్‌లో హైదరాబాద్‌కు ఒక్క మ్యాచ్ కూడా కేటాయించలేదు. నిజానికి సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్టా దక్షిణాది లోని హైదరాబాద్, చెన్నై, బెంగళూరులలోనే మిగిలిన మ్యాచ్‌లను నిర్వహిస్తారని అందరూ భావించారు. ఐపిఎల్ నిర్వాహకులు మాత్రం అందరి అంచనాలను తారుమారు చేస్తూ ఉత్తరాది నగరాల్లోనే ఎక్కువ మ్యాచ్‌లను నిర్వహించాలని నిర్ణయించారు. హైదరాబాద్, చెన్నైలకు ఒక్క మ్యాచ్ కూడా దక్కలేదు. సౌత్‌లో ఒక్క బెంగళూరుకు మాత్రమే ఛాన్స్ లభించింది. ఇక ఉత్త రాదికి చెందిన లక్నో, అహ్మదాబాద్, ఢల్లీ, జైపూర్, కోల్‌కతా, ముంబైలకు మిగిలిన మ్యాచ్‌లు నిర్వహించే అవకాశం దక్కింది. హైదరాబాద్‌కు మాత్రం ఐపిఎల్ నిర్వాహకులు మొండిచెయ్యి చూపారు. ఒక్క మ్యాచ్ కూడా కేటాయించక పోవడంతో అభిమానుల్లో నిరాశ నెలకొంది. ఇతర నగరాలతో పోల్చితే హైదరాబాద్‌లో జరిగే మ్యాచ్‌లకు అభిమానుల నుంచి మంచి స్పందన లభించడం అనవాయితీగా వస్తోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇంకా మూడు లీగ్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా ఉప్పల్‌కు ఒక్కటి కూడా కేటాయించక పోవడంతో అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోల్‌కతాతో జరగాల్సిన మ్యాచ్ అర్ధాంతరంగా రద్దు కావడంతో టికెట్లు కొనుగోలు చేసిన అభిమానులు ఆవేదనకు గురయ్యా రు. రీషెడ్యూల్‌లో హైదరాబాద్‌కు కనీసం ఒక్క మ్యాచ్ అయినా కేటాయిస్తారని భావించినా నిరాశే మిగిలింది.

# 2027 ప్రపంచకప్‌కు కోహ్లీ, రోహిత్ డౌటే..

టీం ఇండియా స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు.. టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర అవుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో వీరిద్దరి అభిమానులు ఎంత మనస్తాపానికి గురయ్యారు. గత ఏడాది జరిగిన టి20 ప్రపంచకప్ విజయం తర్వాత వీరిద్దరు టి20 ఫార్మాట్ నుంచి రిటైర్ అయ్యాడు. ఇప్పుడు టెస్టుల నుంచి తప్పుకో వడంతో కేవలం వన్డేల్లో మాత్రమే వీరిరువు రి ఆట చూసే ఛాన్స్ ఫ్యాన్స్‌కి లభిస్తుంది. రోహిత్ కెప్టెన్సీలో టి20 ప్రపంచకప్, ఛాం పియన్స్ ట్రోఫీని భారత్ సొంత చేసుకుంది. వన్డే ప్రపంచకప్ కూడా ఫైనల్స్‌కు వెళ్లి చేజా ర్చుకుంది. ఇప్పుడు రోహిత్, విరాట్ టార్గెట్ వన్డే ప్రపంచకప్పే. అయితే ఇది జరిగే అవ కాశాలు చాలా తక్కువగా ఉన్నాయని టిం ఇండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డారు. ఇద్దరు వన్డేల్లో గొప్ప ఆట గాళ్లని, 2027ల సెలక్షన్ కమిటీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో మనం చెప్పలే మని అన్నారు. "రోహిత్, కోహ్లీ ప్రపంచకప్ జట్టులో ఉంటారో లేదో.. చెప్పలేం. ఒకవేళ సెలక్షన్ కమిటీ వాళ్లపై నమ్మకం ఉంచితే ఇద్దరు మరో ప్రపంచకప్ ఆడుతారు. నా అభి ప్రాయం ప్రకారం అయితే.. వాళ్లు 2027 ప్రపంచకప్ ఆడరు. వచ్చే ఏడాది ఒకవేళ వా ళ్లిద్దరు మంచి ఫామ్‌లోకి వస్తే.. అది కూడా శతకాలు బాదితేనే అప్పుడు దేవుడు కూడా వాళ్లను జట్టు నుంచి దూరం చేయలేడు" అని గవాస్కర్ పేర్కొన్నారు.







# దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్ల ప్రకటన

ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్2025 ఫైనల్‌కు దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలి యా తమ తమ జట్లను ప్రక టించాయి. 2025 డబ్ల్యుటిసి ఫైనల్ లార్డ్స్ వేదికగా జూన్ 11 నుంచి 15వరకు జరగనుంది. ఇరుజట్లు 15 మంది ఆటగాళ్లతో కూడిన జట్ల వివరాలను వె ల్లడిరచాయి. గాయం కారణంగా శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు దూరమైన రెగ్యులర్ కెప్టెన్, పాట్ కమిన్స్ జట్టులోకి ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యా డు. అలాగే ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్, పేసర్ జోష్ హాజిల్‌వుడ్ కూడా గాయం నుంచి కోలుకుని టెస్టు జట్టులోకి రీఎంట్రీ ఇచ్చారు. ఇక స్పిన్నర్ మ్యాట్ కు హ్నేమన్‌కు కూడా ఆసీస్ సెలక్టర్లు డబ్ల్యూటిసి ఫైనల్ ఆడే జట్టులో చోటు దక్కింది. ఇక దక్షిణాఫ్రికా కెప్టె న్‌గా బవుమా ఎంపికవ్వగా.. పేసర్లు రబడా, ఎన్గిడి తిరిగి టెస్ట్ జట్టులో చోటు దక్కించుకున్నారు. 2023 25 డబ్ల్యుటిసి టెస్ట్‌లో భాగంగా దక్షిణాఫ్రికా 12 టెస్టుల్లో 8 విజయాలతో 69.44 పాయింట్లతో అగ్ర స్థానంలో, ఆస్ట్రేలియా 19 మ్యాచ్‌ల్లో 13 విజయాలతో 67.54 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి తుది పోరుకు అర్హత సాధించాయి.




# డబ్ల్యూటిసి ఫైనల్ కోసం జట్టును ప్రకటించిన ఆసీస్

ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ కోసం ఆస్ట్రేలియా 15 మంది సభ్యులతో జట్టును ప్రకటించింది. వచ్చే నెలలో లార్‌డ్స్‌లో జరిగే డబ్ల్యూటిసి ఫైనల్ లో దక్షిణా ఫ్రికాతో ఆస్ట్రేలియా జట్టు తలపడనుంది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా తుది జట్టును వెల్లడిరచింది. రెగ్యులర్ ఆట గాళ్లందరూ జట్టులో ఉన్నారు. మిచెల్ మార్ష్ గాయప డటంతో అతని స్థానంల బ్యూ వెబ్‌స్టర్ ఆల్ రౌండర్ గా జట్టులో చోటు దక్కించుకున్నాడు. కామెరాన్ గ్రీన్ కూడా చాలా గ్యాప్ తర్వాత తిరిగి జట్టులోకి వచ్చాడు. సామ్ కాన్‌స్టాస్‌ను బ్యాకప్ ఓపెనర్‌గా ఎంపిక చేశారు. మార్నస్ లాబుసేన్ డబ్ల్యూటిసి ఫైనల్‌లో ఓపెనర్ గా వచ్చే అవకాశం ఉంది. గత సీజన్‌లో ఆస్ట్రేలియా తరపున రిజర్వ్ పేసర్లుగా వ్యవహరించిన సీన్ అబాట్, మైఖేల్ నేసర్‌లను జట్టులోకి తీసుకోలేదు. అన్‌క్యాప్డ్ ప్లేయర్ బ్రెండన్ డాగెట్ ను ట్రావెలింగ్ రిజర్వ్‌గా ఎంపిక చేశారు. కాగా, స్వదేశంలో భారత్‌తో జరిగిన బోర్డర్‌గవా స్కర్ సిరీస్‌లో 31 తేడాతో విజయం సాధించిన తరువాత 67.54 పాయింట్లతో ఆస్ట్రేలియా రెండవ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత శ్రీలంకలో జరిగిన సరీస్ ను క్లీన్ స్వీప్ చేసింది. ఈ సీజన్ లో అద్భుత ఆటతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన దక్షిణాఫ్రికా తొలిసారి డబ్ల్యూటిసి ఫైనల్ కు చేరుకుంది.

# పంజాబ్, ఢల్లీ మ్యాచ్ మళ్లీ నిర్వహిస్తాం

పంజాబ్, ఢల్లీ జట్ల ధర్మశాల వేదికగా జరుగుతున్న ఐపిఎల్ మ్యాచ్‌ను బిసిసిఐ అర్ధాంతరంగా నిలిపివేసింది. భారత్‌పాక్ దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో బిసిసిఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఐపిఎల్ పునఃప్రారంభ షెడ్యూ ల్‌లో అర్ధాంతంగా నిలిచిన మ్యాచ్ గురించి బిసిసిఐ ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈ క్రమంలో బిసిసిఐ ఆ మ్యాచ్‌ను తిరిగి మళ్లీ నిర్వహిస్తామని మంగళవారం ప్ర కటించింది. ఆరోజు మ్యాచ్ నిలిచే సమయానికి పంజాబ్ జట్టు 10.1 ఓవర్లలో వికెట్ నష్టానికి 122 పరుగులు చేసింది. సాధారణంగా మ్యాచ్ రద్దయితే ఇరుజట్లకు చెరో పాయింట్ కేటాయిస్తారు. కానీ, రెండు టీమ్‌లకు పాయింట్లు కేటాయించడంపై బిసిసిఐ స్పందించలేదు. మే 24న జైపూర్‌లో పంజాబ్, ఢల్లీ తలపడనున్నట్లు తాజాగా ప్రకటించింది. పంజాబ్ ఇప్పటివరకు 11 మ్యాచ్‌లు ఆడి 15 పాయింట్లతో ఉంది. మిగిలిన మూడు మ్యాచ్‌ల్లో ఒక దాంట్లో గెలిచినా ఆ జట్టు ప్లే ఆఫ్స్ చేరడం ఖాయం. ఐపిఎల్ పునఃప్రారంభ షెడ్యూల్ ప్రకారం బెంగుళూరు, జైపూర్, ఢల్లీ, లక్నో, అహ్మదాబాద్, ముం బయిల్లో లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఫైనల్ జూన్ 3న జరగనుంది.




# విజయవంతమైన కెప్టెన్ విరాట్ కోహ్లీ

ఇంగ్లండ్ పర్యటనకు ముందు క్రికెట్ అభిమానులకు చేదు వార్త. టీమిండియా రన్ మెషిన్, టెస్ట్ క్రికెట్ ఫార్మాట్‌లో విజయవంతమైన కెప్టెన్ విరాట్ కోహ్లీ టెస్టులకు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో సోమవారం భావోద్వేగభరిత పోస్ట్ పెట్టాడు. "14 ఏళ్ల క్రితం తొలిసారిగా టెస్టు క్రికెట్ జెర్సీ ధరించా.. తెల్ల జెర్సీలో ఆడటం వ్యక్తిగతంగా నా మనసుకు చాలా ప్రత్యేకమైనది. నిశ్శబ్దమైన ఆనందం.. సుదీర్ఘమైన రోజులు.. ఎవరికీ కన్పించ ని చిన్న చిన్న క్షణాలు నాతో ఎప్పటికీ ఉంటాయి అలాంటి ఈ ఫార్మాట్ నుంచి దూరం జరగడం అంత తేలిక కాదు. కానీ, నా నిర్ణయం సరైనదే అనిపిస్తోంది. ఈ ఫార్మాట్ కోసం నేను ఎంతో ఇచ్చా. నేను ఆశించిన దానికంటే ఎక్కువే ఇది నాకు తిరిగిచ్చింది. మనసు నిండా సంతృప్తితో, కృతజ్ఞతాభావంతో దీని నుంచి వైదొలుగుతున్నా.." అని కోహ్లీ తన పోస్టులో రాసుకొచ్చాడు. కాగా.. గతేడాది టి20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం రోహిత్ శర్మ, కోహ్లీ, జడేజా ఆ ఫార్మా ట్‌కు గుడ్‌బై చెప్పారు. ఇటీవల రోహిత్ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించ గా.. తాజాగా కోహ్లి కూడా రిటైర్ అవుతున్నట్లు బిసిసిఐ సమాచారమిచ్చాడు. 2011 మధ్యలో టెస్టు క్రికెట్‌లోకి అడుగుపెట్టిన కోహ్లీ.. ఇప్పటివరకు 123 టెస్టుల్లో 46.85సగటుతో 9,230 పరుగులు సాధించాడు. ఇందులో 30 శతకాలు, 31 అర్ధ సెంచరీలు ఉన్నాయి. టెస్టుల్లో 46.85 సగటు సాధించిన నాల్గో బ్యాటర్ కోహ్లీ మాత్రమే. ఈ ఫార్మాట్‌లో విరాట్ వ్యక్తిగత అత్యధిక స్కోరు 254 పరుగులు. 2025 జనవరి 3న ఆస్ట్రేలియాతో చివరి టెస్టు ఆడాడు. టెస్టుల్లో ఎన్నో గొప్ప ఇన్నింగ్స్‌లు ఆడిన విరాట్.. పదివేల పరుగుల మైలురా యికి కొద్ది దూరంలోనే నిలిచి.. ఈ ఫార్మాట్ నుంచి వైదొలిగాడు.




Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in